
28 నుంచి కేయూ డిగ్రీ సెమిస్టర్ పరీక్షలు

- తాజా షెడ్యూల్‌ను ప్రకటించిన అధికారులు
- ప్రైవేట్ కళాశాలలు 25లోగా ఫీజులు చెల్లించాలి..
- కేయూ పరీక్షల నియంత్రణాధికారి ప్రొఫెసర్ కట్ల రాజేందర్

7



ఇంటర్ ఫలితాల్లో బాలికలే టాప్

- వరంగల్ జిల్లాలో సెకండియర్‌లో 69.4, ఫస్టియర్‌లో 58.18శాతం
- హనుమకొండలో సెకండియర్‌లో 73.41, ఫస్టియర్‌లో 69.89శాతం
- ప్రభుత్వ విద్యా సంస్థల్లోనూ మెరిసిన విద్యా కుసుమాలు



వరంగల్ ఎడ్యుకేషన్, ఏప్రిల్ 22 (ఆంధ్రజ్యోతి): ఇంటర్మీడియెట్ పరీక్షల ఫలితాల్లో వరంగల్, హనుమకొండ రెండు జిల్లాల్లోనూ బాలికలే పైచేయి సాధించారు. మంగళవారం ప్రకటించిన ఫలితాల్లో రెండు జిల్లాల్లో ప్రైవేటు విద్యాసంస్థలతో పాటు ప్రభుత్వ విద్యాసంస్థల్లోనూ విద్యార్థులు మెరుగైన మార్కులు సాధించారు. హసన్‌పర్తిలోని టీఎస్సార్జేసీతో పాటు హనుమకొండలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, రెండు జిల్లాల్లోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాల(కేజీబీవీ) విద్యార్థినులు మెరుగైన ఫలితాలు సాధించారు.

వరంగల్ జిల్లాలో ఇలా..

వరంగల్ జిల్లాలో ఫస్టియర్ జనరల్ విభాగంలో మొత్తం 4,967 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా, 2,890మంది 58.18 శాతంతో ఉత్తీర్ణత సాధించారు. ఇక వొకేషనల్ విభాగంలో 847 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా, 478మంది 56.43 శాతంతో ఉత్తీర్ణత సాధించారు. ఇందులో బాలురు 1978 మందికి గాను 851 మంది ఉత్తీర్ణులు కాగా, 2989 మంది బాలికలకు గాను 2039 మంది ఉత్తీర్ణులై ప్రథమ స్థానంలో నిలిచారు. ఇక సెకండియర్ జనరల్ విభాగంలో 4,743 మంది పరీక్షలకు హాజరు కాగా 3,239 మంది 69.4 శాతంతో ఉత్తీర్ణులయ్యారు. ఇక వొకేషనల్ విభాగంలో 658 మందికి గాను 417 మంది 63.37 శాతంతో ఉత్తీర్ణత సాధించారు. అయితే 1866 మంది బాలురు పరీక్షలు రాయగా అందులో 1029 మంది ఉత్తీర్ణత సాధించగా, 2877 మంది బాలికలు పరీక్షలు రాసి 2263 మంది 78.66 శాతంతో ఫలితాల్లో ముందంజలో ఉన్నారు. అయితే గత ఏడాది వరంగల్ జిల్లాలో మొత్తం 62 శాతం మంది ఉత్తీర్ణత సాధించగా ఈ ఏడాది 7.4 శాతం మంది విద్యార్థులు అదనంగా ఉత్తీర్ణత సాధించడంతో 69.4 శాతానికి ఫలితాలు పెరిగాయి.

హనుమకొండ జిల్లాలో..

హనుమకొండ జిల్లాలో ఫస్టియర్ జనరల్ విభాగంలో మొత్తం 18,397 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 12,857 మంది 69.89 శాతంతో ఉత్తీర్ణత సాధించారు. వొకేషనల్ విభాగంలో 1146 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 744 మంది 64.92 శాతంతో ఉత్తీర్ణత సాధించారు. 9,600 మంది బాలురు పరీక్షలు రాయగా, 6,084 మంది ఉత్తీర్ణులు కాగా, 8,797 మంది బాలికలకు గాను 6773 మంది ఉత్తీర్ణులై ప్రథమ స్థానంలో నిలిచారు. ఇక సెకండియర్ జనరల్ విభాగంలో 17,587 మంది పరీక్షలకు హాజరు కాగా 12,912 మంది 73.41శాతంతో ఉత్తీర్ణులయ్యారు. ఇక వొకేషనల్ విభాగంలో 892 మందికి గాను 689 మంది 77.24 శాతంతో ఉత్తీర్ణత సాధించారు. అయితే 9,047 మంది బాలురు పరీక్షలు రాయగా అందులో 6,180 మంది ఉత్తీర్ణత సాధించగా, 8,540 మంది బాలికలు పరీక్షలు రాసి 6,732 మంది 78.83 శాతంతో ఫలితాల్లో ముందంజలో ఉన్నారు. అయితే గత ఏడాది హనుమకొండ జిల్లాలో మొత్తం 73.23 శాతం మంది ఉత్తీర్ణత సాధించగా ఈ ఏడాది స్వల్పంగా ఉత్తీర్ణత పెరిగి 73.41 శాతానికి చేరుకుంది.

ప్రభుత్వ విద్యా సంస్థల్లో...

రెండు జిల్లాల్లో ప్రైవేటు విద్యా సంస్థలతో పాటు పోటీ పడి ప్రభుత్వ విద్యాసంస్థలు మెరుగైన ఉత్తీర్ణత సాధించాయి. హనుమకొండ జిల్లా హసన్‌పర్తిలోని టీఎస్సార్జేసీ విద్యార్థులు ఉత్తమ మార్కులు సాధించారు. ఎంపీసీ సెకండ్ ఇయర్‌లో సి.గౌతమి 993, బి.శ్రావణి 993 మార్కులు సాధించారు. బైపీసీ విభాగంలో సీహెచ్.ధనలక్ష్మి 992 మార్కులు సాధించగా ఎస్.దీప్తి 991 మార్కులు సాధించారు. ఫస్టియర్ ఎంపీసీలో ఎం.తస్విజ 468 మార్కులు సాధించగా, ఎం.సహశ్రీ 457 మార్కులు, బైపీసీలో ఎ.కారుణ్య 437 మార్కులు సాధించగా, బి.వెన్నెల 436 మార్కులు, ఎంఈసీలో వి.సంకీర్తన 494 మార్కులు సాధించారు. వరంగల్ జిల్లాలోని సంగెం, వర్ధన్నపేట కేజీబీవీల్లో విద్యార్థులు 100 శాతం ఉత్తీత సాధించారు. హనుమకొండ జిల్లాలో ఆత్మకూరు, ఎల్కతుర్తి కేజీబీవీ విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించారు. కమలాపూర్ కేజీబీవీ ఎంపీసీ ఫస్టియర్ విద్యార్థిని సీహెచ్.దివ్య 466 మార్కులు సాధించగా, హసన్‌పర్తి కేజీబీవీ ఎంపీహెచ్‌డబ్ల్యు ఫస్టియర్ విద్యార్థిని జె.సాయిప్రియ 497 మార్కులు సాధించారు. వరంగల్ జిల్లా చెన్నారావుపేట కేజీబీవీ ఎంపీహెచ్‌డబ్ల్యు ఫస్టియర్ విద్యార్థిని పాలకుర్తి ఐశ్వర్య 495 మార్కులు సాధించారు.

మే 22 నుంచి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు

ఫలితాల్లో అనుత్తీర్ణత సాధించిన విద్యార్థులకు మే 22 నుంచి అడ్వాన్స్‌డ్ పరీక్షలు నిర్వహించనున్నారు. ఇక రీకౌంటింగ్, రీవాల్యుయేషన్‌కు దరఖాస్తు చేసుకునేందుకు ఇంటర్‌బోర్డు విద్యార్థులకు వారం పాటు సమయాన్ని ఇచ్చింది.

మహిళా సాధికారత కమిటీలో ఎంపీ కావ్య




హనుమకొండ, ఏప్రిల్ 22 (ఆంధ్రజ్యోతి): పార్లమెంట్ సభ్యులతో కలిసి ఏర్పాటు చేసిన మహిళా సాధికారత కమిటీలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య సభ్యురాలిగా నియమితులయ్యారు. ఈ మేరకు లోక్‌సభ సెక్రెటరీ జనరల్ ఉత్పల్ కుమార్‌సింగ్ ఒక బులిటెన్ విడుదల చేశారు. కమిటీ ఛైర్‌పర్సన్‌గా దగ్గుబాటి పురందేశ్వరి నియమితులయ్యారు. లోక్‌సభ నుంచి లవ్లీ ఆనంద్ మరో 17 మంది సభ్యులు ఉన్నారు. రాజ్యసభ నుంచి సంగీతా బల్వంత్ సహా 9 మంది సభ్యులు ఉన్నారు. కమిటీలోని మిగతా సభ్యులు డీకే అరుణ, హర్సిమత్ కౌర్ బాదల్, శోభనాబెన్ మహేంద్రసిన్హ బారేయా, ఇఖ్రా చౌదరి, క్రితి దేవ్ దెబరామన్, ప్రియాంక సతీష్ జర్కిహోలీ, జ్యోత్స్న చరణ్‌దాస్ మహంత్, హేమీ మాలిని, మహిహా కుమారి మెర్వార్, దేల్కర్ కలాబేన్ మోహన్‌బాయి, ఆర్ సుధ, శతాబ్ది రాయ్, హిమాద్రి సింగ్, డాక్టర్ రాణి శ్రీకుమార్, స్మిత ఉదయ్ వాగే ఉన్నారు, ఇంకా రెండు ఖాళీలు ఉన్నాయి.





విన్నర్



'గోడలకు ఉన్న బీటలు బలహీనతలు కావు... అవి కాంతి లోపలికి రావటానికి కారణాలు'... శక్తి దూబేకు అత్యంత ఇష్టమైన మాటలివి. ఆమె దృష్టిలో బలహీనతలనేవి పరాజయాలకు కారణాలు కావు. కొత్త కొత్త మార్గాలను అన్వేషించటానికి మార్గాలు. ఈ మాటలను గాఢంగా నమ్మిన శక్తి దూబే మంగళవారం యూపీఎస్సీ విడుదల చేసిన జాబితాలో దేశంలోనే ప్రథమ స్థానంలో నిలిచారు.

ఓ వైపు ఉద్యోగం చేస్తూ.. మరో వైపు గృహిణిగా ఇంటి వ్యవహారాలను చూసుకొంటూ సివిల్స్‌లో 451 ర్యాంకు సాధించారు నగరానికి చెందిన రాపర్తి ప్రీతి. మధ్యతరగతి కుటుంబం నుంచి వచ్చిన ఆమె... చిన్నప్పటి నుంచీ తన తండ్రి కష్టాన్ని చూసి పెరిగారు. నాన్న తనపై పెట్టుకున్న నమ్మకం... భర్త ప్రోత్సాహం... కోచింగ్ లేకుండానే సివిల్స్ ర్యాంకు సాధించిన ప్రీతిని 'నవ్య' పలుకరించింది.

వర్క్ ఫ్రమ్ హోమ్ చేస్తూ

"మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కూకట్‌పల్లి మాది. మధ్య తరగతి కుటుంబం. ఆర్థికంగా చాలా వెనుకబడి ఉండడంతో కుటుంబం కోసం మా అమ్మ అర్చన, నాన్న రాపర్తి నందకిశోర్ చాలా కష్టపడ్డారు. అన్నయ్య, నేను... ఇద్దరు సంతానం. నేను కీస్ హైస్కూల్‌లో చదివాను. 2016లో ఉస్మానియా యూనివర్సిటీ నుంచి కంప్యూటర్ సైన్స్‌లో ఇంజనీరింగ్ పూర్తి చేశాను. ఓ సాఫ్ట్‌వేర్ కంపెనీలో ఉద్యోగం వచ్చింది. ఉద్యోగం చేస్తూనే సివిల్స్‌కు సన్నద్ధమయ్యాను.

పాపను చూసుకొంటూ...

సివిల్స్‌కు నేను ఎలాంటి కోచింగ్ తీసుకోలేదు. 2019లో మొదటిసారి సివిల్స్ పరీక్ష రాస్తే... మెయిన్స్ వరకు వెళ్లాను. 2021లో నాకు పెళ్లయింది. నా పెళ్లి తరువాత మా నాన్న చనిపోయవారు. నాకు మూడేళ్ల పాప. తనను చూసుకొంటూనే ఉద్యోగం చేసుకుంటున్నాను. కొవిడ్ నుంచి వర్క్ ఫ్రమ్ హోమ్ కావడం కాస్త కలిసొచ్చింది. ఇంట్లో పాపను, కుటుంబాన్ని చూసుకుంటూ ఉద్యోగం చేసుకొనే అవకాశం లభించింది.

మావారి ప్రోత్సాహంతో...

ఎలాగైనా సివిల్స్ సాధించాలన్నది నా కల. మావారు ఆదిమూలం శివప్రసాద్ నాకు అండగా నిలిచారు. నన్ను ప్రోత్సహించారు. అయితే చంటిపాప, ఇంటి పనులు, ఉద్యోగం... వీటన్నిటితో సివిల్స్‌కు సన్నద్ధమవ్వడం సాధ్యం కాదేమోననే సందేహం కలిగింది. అదే విషయం ఆయనకు చెబితే... 'ఇంటి పనులు, ఉద్యోగం వదిలేసైనా సరే సివిల్స్ కోచింగ్‌కు వెళ్ల'మన్నారు. సివిల్స్ పరీక్ష రాసి నాలుగేళ్లు అవుతుందని, కొత్త తరంతో పోటీపడడం కష్టమని అన్నాను. కానీ ఆయన నాలో స్ఫూర్తి నింపారు. దాంతో రెండేళ్ల కిందట పట్టుదలగా సివిల్స్ కోసం ప్రిపరేషన్ ప్రారంభించాను.

ఆన్‌లైన్‌లోనే...

కోచింగ్‌కు వెళ్లకుండా ఆన్‌లైన్‌లోనే సమాచారం సేకరించాను. నాకున్న సందేహాలను కూడా ఆన్‌లైన్ ద్వారానే నివృత్తి చేసుకున్నా. వర్క్ ఫ్రమ్ హోమ్ నాకు చాలా కలిసివచ్చింది. అప్పుడప్పుడూ ఆఫీసుకు వెళ్లేదాన్ని. మా కుటుంబం కూడా అండగా నిలిచింది. అన్నీ సమన్వయం చేసుకుంటూ కష్టపడ్డాను. ఇంటర్వ్యూకు ఎంపికయినప్పుడు కూడా ఎలాంటి కోచింగ్‌కూ వెళ్లలేదు. ఇంటర్వ్యూ విధానం... జవాబులివ్వాల్సిన పద్ధతి తదితర విషయాలన్నీ ఆన్‌లైన్‌లోనే తెలుసుకున్నా.

హైడ్రా గురించి అరా...

ఇంటర్వ్యూలో హైడ్రా గురించి అడిగారు. తెలంగాణలో చిన్న జిల్లాల ఏర్పాటుతో లాభనష్టాలు, రాష్ట్రం అప్పుల్లో కూరుకపోవడానికి గల కారణాలను కూడా అడిగారు. ఇక నేను చేస్తున్న సాఫ్ట్‌వేర్ ఉద్యోగానికి సంబంధించి ప్రశ్నలు వేశారు. ఎక్కడా తడబడకుండా నాకు తెలిసిన విషయాలను చెప్పాను. ఇంటర్వ్యూ నాకు చాలా సంతృప్తినిచ్చింది. 451 ర్యాంకు రావడం చాలా సంతోషంగా ఉంది. ర్యాంకు వస్తుందని ఊహించలేదు. చంకలో బిడ్డ, ఉద్యోగం, కుటుంబం... అన్నీ చూసుకొంటూ సివిల్స్ లాంటి పోటీ పరీక్షలకు సన్నద్ధమవ్వడం కష్టమే. కానీ... నా లక్ష్యం ముందు అవన్నీ చిన్నవే అనిపించాయి."

• బయ్యు దామోదర్

మార్పు కోరే 'శక్తి'

సాధారణంగా యూపీఎస్‌పీ పరీక్షలో మొదటి ర్యాంకుల్లో నిలిచినవారు ఏళ్ల తరబడి చదువుతూనే ఉంటారని, బయట ప్రపంచాన్ని పట్టించుకోరని చాలా మంది అనుకుంటూ ఉంటారు. కానీ శక్తి దూబే ప్రస్థానం చూస్తే వారి అభిప్రాయం కచ్చితంగా మారుతుంది. బనారస్ హిందూ యూనివర్సిటీ (బీహెచ్‌యూ)లో చదువుతున్న సమయంలో హాస్టల్‌లో స్నేహితులతో కూర్చుని మన చుట్టూ జరిగే అనేక విషయాల గురించి చర్చించటం, అర్ధరాత్రి దూరంగా ఎక్కడో పోలీస్ సైరన్ వినిపిస్తే 'నాకు ఏం పర్వాలేదు' అనుకోవటం లాంటి రకరకాల ఘటనలు ఆమెను ముందుకు నడిపించాయి. విజేతగా నిలిచేలా చేశాయి. శక్తి స్వస్థలం ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్. ఆమె తండ్రి పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో పని చేస్తారు. తల్లి గృహిణి. ప్రయాగ్‌రాజ్‌లో స్కూలు చదువు పూర్తయిన తర్వాత శక్తి వారణాసిలోని బీహెచ్‌యూలో చేరారు. అక్కడ హాస్టల్ వాతావరణం తనకు అనేక పాఠాలు నేర్పిందంటారు శక్తి. 'స్టూడెంట్ డిబేటింగ్ కమిటీ'కి నేతృత్వం వహించటంవల్ల ఆమెకు అనేక కొత్త విషయాలు తెలియటం మొదలయింది. "నాకు వ్యవస్థలు ఎలా పనిచేస్తాయో తెలుసుకోవాలనే కోరిక ఉండేది. వాటిని ఎలా మెరుగుపరచాలనే విషయాన్ని ఆలోచించేదాన్ని" అంటారు శక్తి.

స్ఫూర్తి అదే...

యూపీఎస్సీ పరీక్షలు రాయాలనే స్ఫూర్తి ఇతరులను చూసి వస్తుంది. కుటుంబంలో ఎవరైనా సివిల్ సర్వెంట్స్ ఉంటే వస్తుంది. కానీ శక్తికి మాత్రం క్యాంపస్‌లో రాత్రిళ్లు అదనపు క్లాసులకు వెళ్లివస్తున్నప్పుడు పోలీస్ జీప్ సైరన్ విన్నప్పుడు వచ్చింది. "దూరంగా ఎక్కడో పోలీస్ పెట్రోల్ వాహనం సైరన్ వింటే నాకు చాలా ధైర్యం కలిగేది. 'పబ్లిక్ సర్వీస్‌లో ఉంటే ప్రజలకు ఎంతో ధైర్యం ఇవ్వవచ్చు' అనే ఆలోచన నాలో చాలా ఆలోచనలు రేకెత్తించింది" అంటారు శక్తి. "ఆ ఆలోచన పదేపదే రావడంతో నా కుటుంబ సభ్యులతో ఈ విషయం గురించి మాట్లాడాను. ధైర్యం కలగటం అనేది భావోద్వేగాలకు సంబంధించిన విషయం. కానీ దాని వెనక ఒక బలమైన లాజిక్ ఉంది. ఈ రెండూ కలిసి ఉన్నాయి కాబట్టే యూపీఎస్సీ పరీక్షలు రాయాలనుకున్నాను. అమ్మ, నాన్న నాకు అండగా నిలిచారు" అన్నారు శక్తి.

> "దూరంగా ఎక్కడో పోలీస్ పెట్రోల్ వాహనం సైరన్ వింటే నాకు చాలా ధైర్యం కలిగేది. 'పబ్లిక్ సర్వీస్‌లో ఉంటే ప్రజలకు ఎంతో ధైర్యం ఇవ్వవచ్చు' అనే ఆలోచన నాలో చాలా ఆలోచనలు రేకెత్తించింది."

ఆ కవితలు...

శక్తికి కవితలు రాయటం ఒక అలవాటు. సాధారణంగా కవయిత్రులు భావోద్వేగాలకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తుంటారు. కానీ శక్తి దానికి పూర్తి విరుద్ధం. తన అభిప్రాయాలను చాలా సూటిగా, స్పష్టంగా చెబుతారు. సామాన్య ప్రజల అవసరాలను పట్టించుకోకుండా చేసే సంస్కరణలవల్ల ఎటువంటి ప్రయోజనం ఉండదనేది ఆమె స్పష్టమైన అభిప్రాయం. "మన దేశంలో పోలీసు వ్యవస్థ 1861 పోలీస్ చట్టం పరిధిలోనే ఇంకా పని చేస్తోంది. ఆ సమయంలో ఈ చట్టాన్ని ప్రజలను నియంత్రించడానికి ప్రవేశపెట్టారు. సేవ చేయటానికి కాదు. ప్రస్తుతం మన అవసరాలు వేరు. వాటికి తగ్గట్టుగా మారాలి. పోలీస్ వ్యవస్థలో సంస్కరణలు కానిస్టేబుల్ స్థాయి నుంచి మొదలవ్వాలి. ఉన్నతాధికారుల నుంచి కాదు" అంటారు శక్తి. యూనిఫాం సివిల్‌కోడ్ విషయంలో కూడా ఆమెకు స్పష్టమైన అభిప్రాయాలున్నాయి. "యూపీ విషయాన్నే తీసుకుందాం. గ్రామీణ ప్రాంతాల్లో నివసించే మహిళలు అనేక రకాల ఇబ్బందులు పడుతూ ఉంటారు. యూనిఫాం సివిల్ కోడ్‌వల్ల మహిళలకు సమాన హక్కులు లభిస్తాయి. గృహ హింస, కట్నాల కోసం వేధింపులు తగ్గుతాయి" అంటారామె. అయితే దీనిని అమలు చేయటం అంత సులభం కాదనే విషయం కూడా శక్తికి తెలుసు.

"ఒకేసారి యూనిఫాం సివిల్‌కోడ్‌ను అమలు చేస్తే విమర్శలు, వ్యతిరేకత రావచ్చు. అందరి అభిప్రాయాలూ తీసుకొని నిదానంగా ప్రవేశపెడితే మంచిది" అంటారామె. యూపీఎస్సీలో ఆమె అంతర్జాతీయ సంబంధాలను ఒక సబ్జెక్ట్‌గా ఎంచుకున్నారు. ప్రస్తుత ప్రపంచంలో మన దేశానికి ఉన్న ప్రాధాన్యత గురించి ఆమెకు స్పష్టమైన అవగాహన ఉంది. "పర్యావరణ విషయంలో మనం ఇతరులకు మార్గదర్శకంగా ఉన్నాం. అంతర్జాతీయ సోలార్ అలయెన్స్ లాంటి వాటికి నేతృత్వం వహిస్తున్నాం" అని చెబుతున్నారు శక్తి.

చిత్రజ్యోతి
★ SINCE 1965 ★



జూన్ 14న గద్దర్ అవార్డులు

తెలుగు సినీ రంగంలో అవార్డుల ప్రదానోత్సవానికి రంగం సిద్ధమైంది. జూన్ 14న గద్దర్ తెలుగు ఫిల్మ్ అవార్డులను అందించనున్నట్లు ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ దిల్‌రాజు ప్రకటించారు. మంగళవారం హైదరాబాద్‌లోని ప్రసాద్‌ల్యాబ్స్‌లో నిర్వహించిన గద్దర్ అవార్డుల జ్యూరీ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా గద్దర్ అవార్డులను ఇవ్వడానికి 15మందితో కూడిన జ్యూరీ ని ఏర్పాటుచేశామన్నారు. ఆ జ్యూరీ కమిటీ 2024 ఏడాదిలో వచ్చిన సినిమాలలో కొన్నింటిని ఎంపిక చేసి మే చివరి నాటికి "గద్దర్ తెలంగాణ ఫిల్మ్ అవార్డు" కమిటీకి పంపుతుందన్నారు. ఆ తరువాత జ్యూరీ పంపిన వివరాలను పరిశీలించి, అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు. కాగా మంగళవారం ప్రసాద్ ల్యాబ్‌లో నిర్వహించిన జ్యూరీ సమావేశానికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. గద్దర్ సినిమా అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమాన్ని నభూతో న భవిష్యత్తు అన్నట్టుగా జరపాలని, అందుకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి సంపూర్ణ సహకారం ఉంటుందన్నారు. ప్రపంచ స్థాయిలో సినిమా అవార్డుల ఫంక్షన్ ఏ విధంగా నిర్వహిస్తారో అందుకు ఏమాత్రం తగ్గకుండా గద్దర్ సినిమా అవార్డుల కార్యక్రమం నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. హైదరాబాదులో నిర్వహించబోయే గద్దర్ చలనచిత్ర అవార్డుల ఫంక్షన్ గురించి ప్రపంచవ్యాప్తంగా మాట్లాడుకొనే విధంగా కార్యక్రమాన్ని నిర్వహించాలని కమిటీ సభ్యులు, అధికారులకు సూచించారు. రాగద్వేషాలకు అతీతంగా అవార్డులకు సినిమాలను ఎంపిక చేయాలని జ్యూరీ సభ్యులకు సూచించారు. సినీ పరిశ్రమకు కీర్తి ప్రతిష్టలు తెచ్చి పెట్టిన వ్యక్తుల పేరిట అవార్డులు ఇస్తున్నామని, ఇవి భవిష్యత్తు తరాలకు స్ఫూర్తిదాయకంగా ఉండాలన్నారు.

హైదరాబాద్, (ఆంధ్రజ్యోతి)



మంచి సినిమా చేశాననే తృప్తినిచ్చింది

- విజయశాంతి

'ఓ మంచి సినిమా చేశాననే తృప్తిని 'అర్జున్ సన్నాఫ్ వైజయంతి' ఇచ్చింది. ఇంతటి ఘన విజయాన్ని అందించిన ప్రేక్షకులకు కృతజ్ఞతలు' అని అన్నారు సీనియర్ నటి విజయశాంతి. కల్యాణ్‌రామ్, విజయశాంతి ప్రధాన పాత్రల్లో ప్రదీప్ చిలుకూరి దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'అర్జున్ సన్నాఫ్ వైజయంతి'. అశోక్ వర్ధన్ ముప్పా, సునీల్ బలుసు నిర్మించిన ఈ చిత్రం ఇటీవలె విడుదలై సక్సెస్‌ఫుల్‌గా రన్ అవుతోంది. ఈ సందర్భంగా విజయశాంతి మీడియాతో మాట్లాడుతూ 'చాలా విరామం తర్వాత ఒక శక్తిమంతమైన పాత్రలో నటించాను. ప్రేక్షకులు విజయశాంతిని ఎలాంటి పాత్రలో చూడాలని అనుకున్నారో ఈ సినిమాతో అది నెరవేరింది. ఇప్పుడు యాక్షన్ అనేది ఒక రకంగా నాకు ఛాలెంజ్. అయినా చేశాను. పోలీస్ పాత్రలకు నేనైతేనే బాగుంటుందని ప్రేక్షకులు కూడా బలంగా ఫిక్స్ అయిపోయారు. తల్లీకొడుకుల బంధాన్ని, వారికి ఇవ్వాల్సిన గౌరవాన్ని ఈ సినిమాలో బలంగా చూపించాం. చాలా మంది మహిళలు ఫోన్ చేసి సినిమా అద్భుతంగా ఉంది అని అంటున్నారు' అని చెప్పారు.



ఆస్కార్ అవార్డులు.. సరికొత్త మార్పులు

వచ్చే ఏడాది జరగనున్న 98వ ఆస్కార్ అవార్డు వేడుక వివరాలను కమిటీ ప్రకటించింది. 2026 మార్చి 15న ఈ వేడుకను నిర్వహించనున్నట్లు తెలిపింది. అలాగే, కొన్ని నూతన నిబంధనలను ప్రవేశపెట్టింది. ఓటింగ్ విధానంలో కఠిన నిబంధనలతో మార్పులు చేసింది. ఇకపై సినిమాకు ఓట్ చేసే ముందు నామినేట్ అయిన ప్రతీ చిత్రాన్నీ అకాడమీ సభ్యులు తప్పనిసరిగా వీక్షించాలని పేర్కొంది. ఈ విధానం సరిగ్గా అమలు పరిచేందుకు అకాడమీ సభ్యుల వాచింగ్ హిస్టరీపై నిఘా ఉంచనుంది. అలాగే, అచీవ్‌మెంట్ ఇన్ కాస్టింగ్ అనే కేటగిరినీ ప్రవేశపెట్టడంతో పాటు, ఈ విభాగంలో రెండు దశల్లో ఓటింగ్ జరుగుతుందని వెల్లడించింది. ఆస్కార్ కోసం పోటీపడుతున్న చిత్రాలను వచ్చే ఏడాది జనవరి 22న ప్రకటించనున్నారు.

ఇకపై ఏఐ చిత్రాలకూ అవార్డులు

ఇటీవల సినిమాల్లో కృతిమ మేధ పరిజ్ఞానాన్ని వాడుతున్న సంగతి తెలిసిందే. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని వచ్చే ఏడాది నుంచి ఏఐ కేటగిరీలో తెరకెక్కిన చిత్రాలకూ పురస్కారాలు అందించనున్నారు. అయితే, ఈ సాంకేతికతతో తెరకెక్కిన చిత్రాల వల్ల ఇతర సినిమాల విజయావకాశాలకు ఎలాంటి ఇబ్బంది ఉండదని ఆస్కార్ కమిటీ పేర్కొంది. మానవసృజనకే ఎక్కువ ప్రాధాన్యం ఉంటుందని స్పష్టం చేసింది.

యాక్టర్‌నే కానన్నారు



'ఇండస్ట్రీలోకి రాకముందు నా జాతకం చూపిస్తే 'నువ్వు యాక్టర్‌వి కాలేవు' అని చెప్పారు. నేను అవన్నీ పట్టించుకోలేదు. మా అమ్మ తన కొడుకు ఏమైపోతాడో అని అలా జాతకం చూపించారు. కానీ నేను నా మీద నమ్మకంతో ఇండస్ట్రీలోకి వచ్చాను. చేసే పని మీద నమ్మకం పెట్టుకుంటున్నానంతే' అని అన్నారు హీరో ప్రియదర్శి ఆయన కథానాయకుడిగా నటించిన చిత్రం 'సారంగపాణి జాతకం'. ఈ శుక్రవారం విడుదలవుతున్న సందర్భంగా ప్రియదర్శి మీడియాతో మాట్లాడుతూ 'కామన్ మ్యాన్ పాత్ర ఎక్కువ మందికి కనెక్ట్ అవుతుందని నా నమ్మకం. 'మల్లేశం', 'సారంగపాణి' లాంటి సగటు జీవి పాత్రలను మన చుట్టూ చూస్తుంటాం. ఓ కామన్ మ్యాన్ కథే ఈ సినిమా. జాతకాలు నమ్మాలి అని కానీ, నమ్మకూడదు అని కానీ మేం చెప్పలేదు. ఒకరి నమ్మకాలను ఇంకొకరి మీద రుద్దితే ఎలాంటి పరిణామాలు ఎదురవుతాయో చూపించాం' అని చెప్పారు.

ఎస్ఆర్ విద్యార్థుల విజయభేరి

- ఇంటర్ ఫలితాల్లో ఘనవిజయం
- కొనసాగుతున్న విజయ పరంపర


రాంచరణ్


ఇందూరి రశ్మిత


బండి ప్రతిష్ఠిత


అనూహ్య


వైశాలిని


తోడం కార్తీక


తేజస్విని


ప్రశాంతిక రమ్య


లక్ష్మి భవిత


టి స్పందన

హనుమకొండ, ఏప్రిల్ 22 (ఆంధ్రజ్యోతి): ఇంటర్‌మీడియట్ బోర్డు మంగళవారం ప్రకటించిన ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో ఎస్ఆర్ విద్యార్థులు విజయభేరి మోగించారు. ఎంపీసీ విభాగంలో మొత్తం 1000 మార్కులకు గానుఇందూరి రష్మిత 996, కందుకూరి అనూహ్య 995, ఆర్.రాంచరణ్ 995, వి.వెంకట లక్ష్మి తేజస్విని 995మార్కులు సాధించారు. ఎంపీసీ విభాగంలో మొత్తం 1000 మార్కులకు గాను 990మార్కులను 14మంది విద్యార్థులు సాధించారు. బైపీసీ విభాగంలో ఎ.వైశాలి మొత్తం 1000 మార్కులకుగాను 994, టి.కార్తీక 994మార్కులు సాధించారు. ఎంఈసీ విభాగంలో డి.సుస్మిత మొత్తం 1000 మార్కులకు గాను 988 మార్కులు తెచ్చుకు న్నది. సీఈసీ విభాగంలో టి.స్పందన మొత్తం 1000 మార్కులకు గాను 986 మార్కులు సాధించింది. ఇంటర్‌మీడియట్ మొదటి సంవత్సరం ఫలితాల్లో కూడా ఎస్ఆర్ విద్యార్థులు విజయదుందుభి మోగించారు. ఎంపీసీ విభాగంలో మొత్తం 470 మార్కులకు గాను బండ్ల ప్రతిష్ఠ 468, విశాలిని 468, అకోజు హాసిని 468, భూసుపల్లి ప్రశాంతిక రమ్య 468మార్కులు తెచ్చుకున్నారు. బైపీసీలో మొత్తం 440మార్కులకు గాను రాగి శివప్రియ 438,ఎ.శ్రీనిత 438 మార్కులు, ఎంఈసీలో మొత్తం 500 మార్కులకు గాను పి.వికాస్‌కుమార్ శెట్టి 496, ఎ.ఉమామ హేశ్వర్ 495, ఆయుశ్మతి నైనా 495 మార్కులు సాధించారు. విద్యార్థులు సాధించిన ఈ విజయాలకు ఎస్ఆర్ విద్యా సంస్థల ఛైర్మన్ వరదారెడ్డి డైరెక్టర్లు మధుకర్ రెడ్డి, సంతోష్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ ఫలితాలు విద్యార్థులందరికీ స్ఫూర్తిదాయకం కావాలని ఆకాంక్షించారు.

ఇంటర్ ఫలితాల్లో శివాని విద్యార్థుల విశ్వరూపం


విద్యార్థులను అభినందిస్తున్న కళాశాల యాజమాన్యం

వరంగల్ ఎడ్యుకేషన్, ఏప్రిల్ 22 (ఆంధ్రజ్యోతి): ఇంటర్ ఫలితాల్లో శివాని జూనియర్ కాలేజీ విద్యార్థులు విశ్వరూపం చూపినట్లు కళాశాల కరస్పాండెంట్ టి.స్వాతి తెలిపారు. మంగళవారం కళాశాలలో విద్యార్థులు పుష్పగుచ్ఛాలు అందించి అభినందించారు. ప్రథమ సంవత్సరం ఎంపీపీ విభాగంలో ఎన్.రిషిత 470 మార్కులకు 468, ఎన్.నవదీప్ 468, ఎల్.చక్రిక 468, ఎన్.జశ్వంత్ 467, బి.వరుణ్‌తేజ 467, టి.శివకుమార్ 467, ఎన్.తేజశ్రీ 467, బి.పూజిత 467, బి.సంధ్య 467 మార్కులు సాధించారు. అలాగే బైపీసీ విభాగంలో బి.స్వాతి 440 మార్కులకు 435, ఎం.ఇంద్రజ 434, సీఈసీ విభాగంలో ఎం.కార్తీక్ 500 మార్కులకు 484 మార్కులు సాధించినట్లు వివరించారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విభాగంలో సీహెచ్.సాయిజ 1000 మార్కులకు 995, కె.మాధవి 995, బి.మనిష 993, ఆర్.నక్షత్ర 993, కె.దివ్యశ్రీ 992, శరీన్ రోజా 992, హర్షవర్ధన్‌రెడ్డి 991, జెమిని 990 మార్కులు సాధించగా, బైపీ సీ విభాగంలో హసిని 1000 మార్కులకు 993, జి.హన్సిక 992, ఎం.సుష్మిత 992 మార్కులు సాధించినట్లు తెలిపారు. కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా ఫలితాలు సాధిస్తూ మరోసారి శివాని కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించినట్లు కరస్పాండెంట్ స్వామి పేర్కొన్నారు. విద్యార్థులను అభినందించిన వారిలో కళాశాల ప్రిన్సిపాల్స్ జి.సురేందర్‌రెడ్డి, వి.చంద్రమోహన్, డైరెక్టర్లు టి.రాజు, ఎన్.రమేశ్, ఏ.మురళీధర్, వి.సురేశ్, ఎస్.సంతోష్‌రెడ్డి, అధ్యాపకులు ఉన్నారు.

తేజస్ కాలేజీ విజయదుందుభి

వరంగల్ ఎడ్యుకేషన్, ఏప్రిల్ 22 (ఆంధ్రజ్యోతి): ఇంటర్ ఫలితాల్లో తేజస్ కాలేజీ విద్యార్థులు విజయభేరి మోగించినట్లు కళాశాల డైరెక్టర్లు పి.అశోక్‌రెడ్డి, పి.మహేందర్‌రెడ్డి, ఎస్.కవిత తెలిపారు. ప్రథమ సంవత్సరం ఎంపీసీ విభాగంలో డి.దీక్షితరెడ్డి 470 మార్కులకు గాను 468 మార్కులు, జే.హాసిని 468, ఎస్.శ్రావ్య 464, ఎ.అశ్విత్ 464, బి.హాసిని 463 మార్కులు సాధించారు. అలాగే బైపీసీ విభాగంలో బి.సౌమ్యా 440 మార్కులకు 432, పి.శరణ్య 426 సాధించారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విభాగంలో 1000 మార్కులకు గాను ఎన్.మనిష 992, ఎస్.అశ్విత 989, పి.రక్షిత 985, కె.మౌనిక 983 మార్కులు సాధించగా, బైపీసీ విభాగంలో జి.నక్షత్ర 987 మార్కులు సాధించినట్లు వివరించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అబినందించారు.


విద్యార్థులు అభినందిస్తున్న కళాశాల యాజమాన్యం


విద్యార్థులను అభినందిస్తున్న కళాశాల యాజమాన్యం

ఇంటర్ ఫలితాల్లో షైన్ ప్రభంజనం

హనుమకొండ టౌన్, ఏప్రిల్ 22 (ఆంధ్రజ్యోతి): ఇంటర్మీడియేట్ ఫలితాల్లో హనుమకొండ బాలసముద్రంలోని షైన్ కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ర్యాంకులు సాధించినట్లు షైన్ విద్యాసంస్థల ఛైర్మన్ మూగుల కుమార్ యాదవ్, డైరెక్టర్లు మూగుల రమ, పి.రాజేంద్రకుమార్, షైన్ రెసిడెన్షియల్ స్కూల్ అండ్ క్యాంపస్ డైరెక్టర్ జె.శ్రీనివాస్, ఐటీ కో ఆర్డినేటర్ మూగుల రమేష్ యాదవ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీసీ మొదటి సంవత్సరంలో ఎం. దీక్షిత 468, కె.యశస్విని కుమారి 467, కె.నిశాంత్ 467తోపాటు 11మంది విద్యార్థులకు 466 మార్కులు, 23 మంది విద్యార్థులకు 465 మార్కులు, బైపీసీ మొదటి సంవత్సరంలో అకిబ్ ఆలీ 437, సీహెచ్. కీర్తన 436, సీహెచ్. అజిత్‌రెడ్డి 435, ఎం.డి.సాదుద్దీన్ 435, రెండో సంవత్సరం ఎంపీసీలో అనువర్షిణి 992, జి.వికాస్ 991, భార్గవి వీరారెడ్డి 991, ఎం.వరుణ్ సందేష్ 991, ఎం.రక్షిత 990, బైపీసీలో డి.ఇందు 991, కె.సహస్ర 991, వెంకటశివాని 989, ఎం.రమ్య 989, టి.హాసిని 987 మార్కులు సాధించారు. రెండో సంవత్సరం ఎంపీసీలో 970 మార్కులకు పైగా 66 మంది విద్యార్థులు, బైపీసీలో 960కి పైగా 31 మంది విద్యార్థులు, మొదటి సంవత్సరం ఎంపీసీలో 460కిపైగా మార్కులు 67 మంది, బైపీసీలో 10మంది విద్యార్థులు 430కిపైగా మార్కులు సాధించారు.

ఈ కార్యక్రమంలో షైన్ విద్యాసంస్థల డైరెక్టర్ ఐటీ కో ఆర్డినేటర్ రమేష్‌యాదవ్, కళాశాల ప్రిన్సిపాల్ మార బోయిన రాజుగౌడ్, కె.శ్రీనివాసన్, సంధ్య, ప్రశాంత్, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

వైబ్రంట్ అకాడమీ ప్రభంజనం

హనుమకొండ టౌన్, ఏప్రిల్ 22 (ఆంధ్రజ్యోతి): హనుమకొండ బాల సముద్రంలోని వైబ్రంట్ కళాశాల విద్యార్థులు ఇంటర్మీడియేట్ ఫలితాల్లో ప్రభంజనం సృష్టిం చారని కళాశాల ఛైర్మన్ సిరంగి శ్రీనివాస్, డైరెక్టర్ సీహెచ్. రాజేందర్‌రెడ్డి మంగళవారం తెలిపా రు. మొదటి సంవత్సరం ఎంపీసీలో సాయి చంద్ర 467, ఎన్.నిహాన్ 467, పి.శ్రీమహర్ష 467, జి.జాహ్నవి 466, ఎం.రాంచరణ్ 466, ఎం.కార్తీక్‌రెడ్డి 466, బైపీసీలో బి.వినాయక్ 435, ఎ.హర్షిత 431, కె.సాయి 431తోపాటు 85 మంది విద్యార్థులు ఎంపీసీలో 400 మార్కులకు పైగా.. బైపీసీలో 15 మంది విద్యార్థులకు 350 మార్కులకు పైగా ఫలితా లు సాధించినట్లు ఛైర్మన్ సిరంగి శ్రీనివాస్ తెలిపారు. కాగా, విద్యార్థులను కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు ఘనంగా అభినందించా రు. ఈ కార్యక్రమంలో వైబ్రంట్ అకాడమీ ప్రిన్సిపాల్ పి.శేషకుమార్, అడ్మినిస్ట్రేషన్ హెడ్ జి.రఘుపతి, కో ఆర్డినేటర్ రాము గుమ్మడి, అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ ఫలితాల్లో మోషన్ విద్యార్థుల ప్రతిభ



విద్యార్థులతో ఛైర్మన్ వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్

రాంనగర్, ఏప్రిల్ 22 (ఆంధ్రజ్యోతి) : ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సర ఫలితాల్లో హనుమకొండ నయీంనగర్‌కు రాజస్థాన్ కోటా బ్రాంచ్‌కు చెందిన మోషన్ విద్యార్థులు రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించినట్లు మోషన్ కళాశాల ఛైర్మన్ వడ్లకండ వేణుగోపాల్‌గౌడ్ తెలిపారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం బైపీసీ విభాగంలో గండ్ర షణ్ముకశ్రీ 993, షాగుప్త 992, బండి రేణుక 991, ఎంపీసీ విభాగంలో గుండవేని అశ్విత 992 సాధించగా, ఎంపీసీ ఫస్ట్ ఇయర్‌లో చింతాకుల శ్రీతేజ, 467, పల్లిక 467, శ్రీవర్షిత 467, దేవాన్ష్ చౌహాన్ 467, తీర్థాల అశ్విత 466, బిట్ల హాసిని 466, మర్రి శ్రీష్మ 465, అక్కినపల్లి నిహారిక 465, ఇమ్మడి శరణ్య 465, బైపీసీ విభాగంలో ఒల్లోజీ హరి హరిణి 430, దుంపటి శ్రీనిత 430 మార్కులతో అత్యధిక మార్కులు సాధించినట్లు వేణుగోపాల్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు, తల్లితండ్రులు, ర్యాంకులు సాధించడానికి కృషి చేసిన అధ్యాపకబృందంను అభినందించారు. ఈ కార్యక్రమంలో మోషన్ కళాశాల డైరెక్టర్ పెరుమాండ్ల అనిల్‌కుమార్, బ్రాంచ్ హెడ్ ముత్యాల సురేశ్, కోటా అధ్యాపకులు అనూప్ కపూర్, రామన్ పండా, ప్రదీప్ పాఠక్, సురేందర్ కుమార్ సాహూ, శ్రీనువాస్‌రెడ్డి, సరోత్తంరెడ్డి, తాళ్లపల్లి రమేశ్, మండల రాజు, లక్ష్మణ్, మౌనిక, నాగరాణి, భాగ్యలక్ష్మీ, తదితరలు పాల్గొన్నారు.


విద్యార్థులను అభినందిస్తున్న రెజోనెన్స్ యజమాన్యం

రెజోనెన్స్ విద్యార్థుల విజయకేతనం

రాంనగర్, ఏప్రిల్ 22 (ఆంధ్రజ్యోతి): ఇంటర్మీడియట్ ఫలితాల్లో రెజోనెన్స్‌కు చెందిన ఫస్ట్ ఇయర్ విద్యార్థులు ఎంపీసీ, బైపీసీ విభాగంలో స్టేట్ ర్యాంకులు సాధించడంతో పాటు ఓవరాల్‌గా కళాశాల నుంచి 80 రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించినట్లు కళాశాల ఛైర్మన్ లెక్కల రాజిరెడ్డి తెలిపారు. ఇంటర్ ఫస్ట్ ఇయర్ ఎంపీసీ విభాగంలో భూక్య మనోజ్‌కుమార్ 468, వేముల అనిక్షిత 468, గందే వర్ష 468, మంతిని సహస్ర 468, బైపీసీ విభాగంలో గండ్ర శ్రీజ 438, చాపర్తి శ్రీనిధి 436, దర్శుల శ్రీతిక 436, సెకండ్ ఇయర్ ఎంపీసీ విభాగంలో నీలం నిక్షిత 995, బుర్ర అక్షిత 994, బైపీసీ విభాగంలో యం. పూజిత శ్రీ 992, ఆర్.ఇక్షవర్ 992, డి.త్రిలోచన్ 992, యం.అస్మిత 992 మార్కులు సాధించారన్నారు. ఈ సందర్భంగా ర్యాంకులు సాధించిన విద్యార్థులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్స్ లెక్కల మహేందర్‌రెడ్డి, మాదిరెడ్డి దేవేందర్‌రెడ్డి, సీఏఓ లెక్కల రమ్య, అకడమిక్ డీన్ బి.యస్. గోపాల్‌రావు, డీన్ సాంబశివుడు, వివిధ బ్రాంచ్‌ల ప్రిన్సిపాళ్లు పాల్గొన్నారు.


విద్యార్థులను అభినందిస్తున్న కళాశాల యాజమాన్యం

సత్తా చాటిన ఓరుగల్లు కళాశాల విద్యార్థులు

హసన్‌పర్తి, ఏప్రిల్ 22 (ఆంధ్రజ్యోతి): ఇంటర్ ఫలితాల్లో హనుమకొండలోని ఓరుగల్లు జూనియర్ కళాశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి మార్కులతో విజయ కేతనం ఎగురవేసినట్లు కళాశాల ఛైర్మన్ టి.జయపాల్ తెలిపారు. ఈ సందర్భంగా ద్యార్థులు సాధించిన ఫలితాల వివరాలను వెల్లడించారు. ఇంటర్ సెకండ్ ఇయర్‌లో బైపీసీ విభాగం నుంచి దీపిక జాన్వర్ 990, ప్రణ్విత 988, ఎంపీసీ విభాగంలో వీరవర్మ 984, ఇంటర్ ఫస్ట్ ఇయర్ ఫలితాలలో బైపీసీ విభాగంలో రహ్మత్ ఉన్నీసా 433 రాష్ట్ర స్థాయి మార్కులతో సత్తా చాటినట్లు తెలిపారు. అత్యంత ప్రతిభకనబర్చిన విద్యార్థులతో పాటు ఫలితాల సాధనకు కృషి చేసిన అధ్యాపక సిబ్బందిని కళాశాల ఛైర్మన్ టి.జయపాల్, డైరెక్టర్లు చరణ్, కిరణ్‌రెడ్డి, రాజేంద్రచారి అభినందించారు.

జైభారత్ ప్రభంజనం

రాంనగర్, ఏప్రిల్ 22 (ఆంధ్రజ్యోతి): ఇంటర్మీడియట్ ఫలితాల్లో రాష్ట్రసాయిలో జైభారత్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ రావికంటి కర్ణాకర్ తెలిపారు. ఈ సందర్భంగా విజయం సాధించడానికి కృషి చేసిన అధ్యాపక బృందాన్ని కర్ణాకర్ అభినందించారు. ప్రథమ సంవత్సర యంఈసీ విభాగంలో అశ్విన్ ప్రసాద్ 489, దేవాన్ష్ జోషి 484, ఎ.చరణ్ 457, సీఈసీ విభాగంలో జి.ప్రేమ్ 453, సచిన్‌కుమార్ పరీక్ 451, సర్దార్ హర్‌ప్రీత్ సింగ్ 450, ద్వితీయ సంవత్సరం సీఈసీ విభాగంలో సదాఫ్ 959, ఎంఈసీ విభాగంలో జి.శ్రీష 957, ఓ.లలిత్ 957, సీఈసీ విభాగంలో పూజ అగర్వాల్ 948, ఎంఈసీ విభాగంలో ఎం.అనుదీప్తి 933, సీఈసీ విభాగంలో ఎం.డి. అజాం 923, డి.పవన్‌సింగ్ 921 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ పేర్కొన్నారు.

ఏకశిల కళాశాల విద్యార్థుల విజయభేరి


ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందిస్తున్న గౌరు తిరుపతిరెడ్డి

వరంగల్ ఎడ్యుకేషన్, ఏప్రిల్ 22 (ఆంధ్రజ్యోతి): ఇంటర్మీడియట్ ఫలితాల్లో ఏకశిల జూనియర్ కళాశాల విద్యార్థులు విజయకేతనం ఎగురవేసినట్లు ఏకశిల విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ గౌరు తిరుపతిరెడ్డి తెలిపారు. ప్రథమ సంవత్సరం ఎంపీసీ విభాగంలో పి.కావ్య 470 మార్కులకు గాను 468, పి.సాయి గణేష్ 466, డి.సాయిరాజ్ 466, ఎం.గణేష్ 4666, బైపీసీ విభాగంలో టి.లలిత 440 మార్కులకు 437, పి.అర్చన 437, పి.హసిక 436, ఇ.అర్చన 436 మార్కులు సాధించగా, సీఈసీ విభాగంలో ఎం.డి.సానియా 500 మార్కులకు 488, ఎ.రష్మిక 487 మార్కులు, ఎంఈసీ విభాగంలో టి.అశ్విత 500 మార్కులకు 495 సాధించారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విభాగంలో 1000 మార్కులకు జె.ప్రతీశ్వర్ 993, ఇ.మనోగ్న 990 మార్కులు సాధించగా, బైపీసీ విభాగంలో డి.లక్ష్మీ వైష్ణవి 1000 మార్కులకు 990, సీఈసీ విభాగంలో సుమయ తన్వీర్ 1000 మార్కులకు 974 మార్కులు సాధించినట్లు వెల్లడించారు. ఈ మేరకు మంగళవారం కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో గౌరు తిరుపతిరెడ్డి మాట్లాడుతూ.. నిరంతర యాజమాన్య పర్యవేక్షణ, పటిష్టమైన ప్రణాళిక, సమష్టి కృషితోనే ఉత్తమ ఫలితాలు సాధ్యమైనట్లు తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించారు.

28 నుంచి కేయూ డిగ్రీ సెమిస్టర్ పరీక్షలు

తాజా షెడ్యూల్‌ను ప్రకటించిన అధికారులు

కేయూ క్యాంపస్, ఏప్రిల్ 22 (ఆంధ్రజ్యోతి): కాకతీయ యూనివర్సిటీ డిగ్రీ 2, 4, 6 రెగ్యులర్ సెమిస్టర్ పరీక్షలతో పాటు 1, 3, 5వ సెమిస్టర్ బ్యాక్‌లాగ్ పరీక్షల తాజా షెడ్యూల్‌ను మంగళవారం కేయూ పరీక్షల నియంత్రణాధికారి ప్రొఫెసర్ కట్ల రాజేందర్, అదనపు పరీక్ష నియంత్రణాధికారులు డాక్టర్ ఎం.తిరుమలదేవి, డాక్టర్ పి.వెంకటయ్యలు విడుదలచేశారు. ఏప్రిల్ 21 నుంచి జరగాల్సిన పరీక్షలను ఏప్రిల్ 28 నుంచి నిర్వహిస్తామని తాజా షెడ్యూల్ వెలువరించారు.

ప్రైవేటు కళాశాలల నిరసనతో..

రాష్ట్ర ప్రభుత్వం 4 ఏళ్లుగా తమకు ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు విడుదల చేయడం లేదని ప్రైవేట్ డిగ్రీ కళాశాలలు కొన్ని రోజులుగా నిరసన వ్యక్తం చేస్తున్నాయి. ఈ క్రమంలో వర్సిటీకి డిగ్రీ విద్యార్థుల పరీక్షల ఫీజులు, నామినల్ రూల్స్ ఇవ్వలేదు. దీంతో వర్సిటీ అధికారులు పరీక్షలను తాత్కాలికంగా వాయిదా వేశారు. ఈ నేపథ్యంలో మంగళవారం కేయూ వైస్‌చాన్స్‌లర్ ప్రొఫెసర్ కర్నాటి ప్రతాప్‌రెడ్డి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వల్లూరి రామచంద్రం నేతృత్వంలో పరీక్షలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఏప్రిల్ నెల ముగుస్తున్నప్పటికీ డిగ్రీ పరీక్షలు నిర్వహించకపోవడంతో విద్యార్థుల భవిష్యత్‌పై ప్రభావంచేసే ప్రమాదం ఏర్పడుతోందని భావించారు. కేయూ పరిధిలో 1.4 లక్షల మంది విద్యార్థులు డిగ్రీ పరీక్షలు రాసి వచ్చే ఏడాది పీజీతో పాటు ఇతర పోటీ పరీక్షలకు హాజరు కానున్న నేపథ్యంలో వర్సిటీ అధికారులు పరీక్షల నిర్వహణ ఏర్పాట్లు చేశారు.

25 వరకు ప్రైవేట్ కళాశాలకు గడువు

ఏప్రిల్ 25 వరకు వర్సిటీ పరీక్షల నియంత్రణాధికారు లు ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలకు గడువు విధించారు. విద్యార్థుల ఫీజులు, నామినల్ రూల్స్ వర్సిటీ పరీక్షల నియంత్రణాధికారి కార్యాలయంలో అందచేయాలని నిర్దిష్టమైన ఆదేశాలు జారీ చేశారు. 21 నుంచి జరగాల్సిన పరీక్షలు ప్రైవేట్ కళాశాలల ఒత్తిడి మేరకే వారంపాటు రీషెడ్యూల్ చేశామని వర్సిటీ అధికా రులు చెబుతున్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్ షిప్‌ల విషయాలు ప్రభుత్వం చేతుల్లో ఉండటంతో తామేమీ చేయలేమని, విద్యార్థులకు కచ్చితంగా పరీక్షలు నిర్వహిస్తామని పరీక్షల నియంత్రణాధికారులు చెబుతున్నారు. ఏప్రిల్ 25 వరకు ఫీజులు చెల్లించి, వివరాలు ఇచ్చిన కళాశాల విద్యార్థులకు పరీక్షలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు. అన్ని ప్రైవేట్ కళాశాలలు తమకు సహకరించాలని వర్సిటీ అధికారులు చెబుతున్నారు.

టైం టేబుల్ రీ షెడ్యూల్ కేయూ వెబ్‌సైట్‌లో..

కేయూ పరిధిలోని ఉమ్మడి వరంగల్, ఖమ్మం, ఆదిలాబాద్ జిల్లాల్లో డిగ్రీ బీఏ, బీకామ్, బీఎస్సీతో పాటు ఇతర డిగ్రీ కోర్సుల 2, 4, 6వ సెమిస్టర్‌తో పాటు బ్యాక్ లాగ్ 1, 2, 5వ సెమిస్టర్ సమగ్రమైన టైంటేబుల్‌ను కాకతీయ యూనివర్సిటీ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచుతామని పరీక్షల నియంత్రణాధికారులు వెల్లడించారు. విద్యార్థులు వర్సిటీ వెబ్‌సైట్ https://kakatiya.ac.in/లో చూడవచ్చునని వెల్లడించారు.

ముందే చెప్పిన 'ఆంధ్రజ్యోతి'

డిగ్రీ సెమిస్టర్ పరీక్షల నిర్వహణపై సందిగ్ధం ఏర్పడుతున్న దృష్ట్యా విద్యార్థుల ఆందోళనల నేపథ్యంలో వర్సిటీ అధికారులు కేయూ వీసీ ప్రొఫెసర్ కర్నాటి ప్రతాప్‌రెడ్డి మంగళవారం వర్సిటీకి రాగానే తాజా పరిస్థితిపై సమీక్షించి మంగళవారం పరీక్షల రీషెడ్యూల్ టైంటేబుల్‌ను విడుదల చేస్తారని 'ఆంధ్రజ్యోతి'లో మంగళవారం ప్రచురించింది. ఈ మేరకు వర్సిటీ అధికారులు పరీక్షలపై నిర్ణయం తీసుకుని రీషెడ్యూల్‌ను విడుదల చేశారు.

సువిద్య విద్యార్థినులకు ఉత్తమ ర్యాంకులు


బి. దేవిశ్రీ


డి. ప్రితిక


సిరిచందన


ఎన్. ద్యుతిరెడ్డి

హనుమకొండ టౌన్, ఏప్రిల్ 22 (ఆంధ్రజ్యోతి): ఇంటర్మీడియేట్ ఫలితాల్లో హనుమకొండ నక్కలగుట్టలోని సువిద్య జూనియర్ కళాశాల ఉత్తమ ఫలితాలు సాధించినట్లు కళాశాల కరస్పాండెంట్ కె.శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఎంపీసీ మొదటి సంవత్సరంలో ఎన్.ద్యుతిరెడ్డి 470, ఎస్.జీవిక 470, పి.శ్రీజ 470, మొదటి సంవత్సరంలో బైపీసీలో పి.షణ్ముఖి ప్రియ 440, రెండో సంవత్సరం ఎం.సిరిచందన 986, బి.దేవిశ్రీ 985, డి.ప్రీతిక 985 మార్కులు సాధించినట్లు కరస్పాండెంట్ శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. విద్యార్థినులను అధ్యాపక బృందం అభినందలు తెలిపినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు ఎ.జితేందర్‌రెడ్డి, ఎన్.వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాళోజీ విద్యార్థుల ప్రభంజనం

హనుమకొండ, ఏప్రిల్ 22 (ఆంధ్ర జ్యోతి): ఇంటర్ ప్రథమ, ద్వితీయ సం వత్సరం ఫలితాల్లో కాళోజీ జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ఫలి తాలు సాధించారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం బైపీసీ విభాగంలో డి.సురేష్ 993, ఎస్.వైష్ణవి 991, ఎంపీసీ విభాగంలో హెచ్.శ్రీకృతి 991, జి.తేజ స్విని 991, టి.హాసిని 989, ఎ.అను రాఘవ గౌడ్ 985, ఈ.స్ఫూర్తి 985 మార్కులు సాధించారు. అలాగే ప్రథమ సంవత్సరం ఎంపీసీ విభాగంలో ఎస్.వంశీ 463, డి.సింధు 461, కె.అక్షిత 460, ఎన్.శ్రీనిధి 460, అదే విధంగా ప్రథమ సంవత్సరం బైపీసీ విభాగంలో ఎం.ఆశ్రయ 428, ఆర్.మానస 421, బి.హారిక 421 మార్కులు సాధించినట్లు కాలేజీ ఛైర్మ న్ ఎస్.శ్యామ్‌సుందర్ రెడ్డి, ప్రిన్సిపాల్ వైకేఎస్, కాలేజీ డైరెక్టర్లు కె.తిరుపతి రెడ్డి, ఈ.అనిల్‌రెడ్డి, టి.మధుకర్ రెడ్డి, ఎం.సతీష్ కుమార్ విద్యార్థుల విజయో త్సవంలో పాల్గొని ఉత్తమ ఫలితాలు సాధించినందుకు పుష్పగుచ్ఛాలు ఇచ్చి అభినందించారు.


విద్యార్థులను అభినందిస్తున్న కళాశాల ప్రిన్సిపాల్

ఇంటర్ ఫలితాలలో కృష్ణవేణి ప్రభంజనం

ఖమ్మం ఖానాపురంహవేలి, ఏప్రిల్ 22(ఆంధ్రజ్యోతి): ఇంటర్ మొదటి, ద్వితీయ సంవత్సర పరీక్ష ఫలితాలలో వరంగల్‌లో కృష్ణవేణి జూనియర్ కళాశాల విద్యార్థులు మార్కుల ప్రభంజనం సృష్టించారని కళాశాల డైరెక్టర్లు గొల్లపూడి జగదీష్, మాచవరపు కోటేశ్వరరావు, యార్లగడ్డ వెంకటేశ్వరావులు తెలిపారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విభాగంలో కె. హాసిని 994, ఎ. ప్రింబిక 993, సాయిసంజన, వై. స్ఫూర్తి 993, టి. చందాన 991ఎస్. సంతోష్‌రెడ్డి 991వంటి మార్కులు సాధించారని తెలిపారు. బైపీసీ విభాగంలో బి. జ్యోత్స్నా 994, కె. నవ్యశ్రీ 988 మార్కులు సాధించారని తెలిపారు. జూనియర్ ఇంటర్ ఎంపీసీ విభాగంలో ఆర్. భువనకృతి 468, బి.పవిత్ర 468, ఇ.హర్షిత్ 467, ఎం. వెంకటేశ్వర్లు, ఎం. సాయిసాత్విక, వి.రాజిలక్ష్మి, వి. ఎస్.ఎస్ లక్ష్మి, వి.గణేష్, సిహెచ్. సౌమ్యశ్రీ, పి. హర్షవర్ధన్‌లు 467 మార్కులు సాధించారని తెలిపారు. బైపీసీ విభాగంలో జి. ప్రహర్ష 437, ఎన్. కరణశ్రీ 437, సీహెచ్. ఇందిరా 436, కె.అఖిల్ సాయి 436, ఎండి.అయేషా 436, వంటి మార్కులు సాధించారని తెలిపారు. ఎంఈసీ విభాగంలో ఈ. సహస్రలీల 491, సీఈసీలో ఎం.వర్ష 483 మార్కులు సాధించారని తెలిపారు. సమష్టి కృషితోనే రాష్ట్ర స్థాయి మార్కులు సాధించామని తెలిపారు. అనంతరం విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ గుర్రం రామచంద్రయ్య, డీన్ ఏలూరి వంశీ, ఏవో నిరంజన్‌కుమార్, అధ్యాపకులు పాల్గొన్నారు.

కాంట్రాక్టు అధ్యాపకుల దీక్షకు మద్దతు

కేయూ క్యాంపస్, ఏప్రిల్ 22 (ఆంధ్రజ్యోతి): కేయూ పరిపాలన భవనం ఎదుట కాంట్రాక్టు అధ్యాపకులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు మంగళవారం 4వ రోజుకు చేరాయి. దీక్షలకు మాజీ ఎంపీ సీతారాంనాయక్ మద్దతు తెలిపారు. కాంట్రాక్టు అధ్యాపకులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. వారి సమస్యలను పరిష్కారించాలని కేయూ అధ్యాపకుల సంఘం మాజీ జనరల్ సెక్రటరీ ప్రొఫెసర్ మామిడాల ఇస్తారీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాగా, కాంట్రాక్టు అధ్యాపకుల క్రమబద్ధీకరణకు వ్యతిరేకంగా కేయూ రెండో గేటు వద్ద ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ దీక్షల్లో సంఘం రాష్ట్ర జనరల్ సెక్రటరీ డాక్టర్ శ్రీధర్‌కుమార్‌లోథ్, సాధు రాజేశ్, కరుణాకర్‌రావు, సంకినేని వెంకన్న, సతీశ్, నిరంజన్, సూర్యం, నాగయ్య, శ్రీదేవి, శ్రీలత, రేఖ, వీణ, సునిత, సుకన్య తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా పార్టుటైమ్ అధ్యాపకులు తమకు న్యాయం చేయాలంటూ పూలే, భగత్‌సింగ్, అంబేద్కర్, స్వామి వివేకనంద, అంబేద్కర్‌ల ఫొటోలు పట్టుకుని నిరసన తెలిపారు. చాలీచాలని వేతనాలతో ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టుటైమ్ అధ్యాపకుల సంఘం అధ్యక్ష కార్యదర్శులు వై.రాంబాబు, నరేంద్రనాయక్, దేవోజీ, భాగ్యమ్మ, మౌనిక, భిక్షప తి, దాసు, రాజన్న, హరికుమార్, రమేశ్, శ్రీవాత్సవ, కిరణ్‌కుమార్, శంకర్, శ్రీధర్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణ చర్యలు చేపడుతున్నాం

ఒ.రమేష్, సీఐ, మామునూరు

ముఖాముఖి



ఆంధ్రజ్యోతి: జాతీయ రహదారిపై ఎన్ని ప్రమాదాలు జరిగాయి..?

సీఐ: గత నాలుగేళ్లలో 160కి పైగా రోడ్డు ప్రమాదాలు జరుగగా 84 మంది మృతిచెందారు. 132 మంది తీవ్రగాయాలపాలయ్యారు.

ఆంధ్రజ్యోతి: మీ పోలీస్‌స్టేషన్ పరిధిలో క్రైమ్ రేట్ ఎలా ఉంది..?

సీఐ: గత సంవత్సరంలో దాదాపు 244 కేసులు నమోదు కాగా ఈ సంవత్సరంలో కూడా అదే రేంజ్‌లో ఉన్నాయి.

ఆంధ్రజ్యోతి: ఇ-సాక్ష్యా పనితీరు ఎలా ఉంది..? ఇప్పటి వరకు ఎన్ని కేసులు నమోదయ్యాయి..?

సీఐ: ఇ-సాక్ష్యా పనితీరు బాగుంది. ఇందులో ఇప్పటి వరకు మూడు నుంచి నాలుగు కేసులు నమోదయ్యాయి.

ఆంధ్రజ్యోతి: రోడ్డు ప్రమాదాలను ఎలా నియంత్రిస్తున్నారు..?

సీఐ: డ్రంకెన్‌డ్రైవ్ తనిఖీలు చేపడుతున్నాం. వాహన వేగాన్ని తగ్గించడానికి సూచిక బోర్డులు ఏర్పాటు చేస్తున్నాం.

ఆంధ్రజ్యోతి: మీ పీఎస్ పరిధిలో రౌడీషీటర్లు ఎంత మంది ఉన్నారు..? వారికి ఎప్పుడెప్పుడు కౌన్సిలింగ్ ఇస్తున్నారు..?

సీఐ: ముగ్గురు ఉన్నారు. వారికి క్రమం తప్పకుండా కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నాం.

ఆంధ్రజ్యోతి: పీఎస్‌లో సిబ్బంది కొరత ఉందా..?

సీఐ: ఏమీ లేదు. ఇద్దరు ఎస్‌ఐలతో పాటు సరిపడా సిబ్బంది ఉన్నారు.

- మామునూరు (ఆంధ్రజ్యోతి)

ఇంటర్ ఫలితాల్లో విద్యార్థుల ప్రతిభ


కె.జష్నిత (991)


జి.నవజ్యోతి (991)


ఎస్.ప్రీతి (985)


పి.అశ్రిత (977)

వరంగల్ ఎడ్యుకేషన్, ఏప్రిల్ 22(ఆంధ్రజ్యోతి): ఇంటర్ ఫలితాల్లో వరంగల్ ఉర్సుగుట్ట మహాత్మాజ్యోతిబా పూలే (ఎంజేపీ) తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ బాలికల గురుకుల కళాశాల విద్యార్థినులు అత్యుత్తమ ఫలితాలు సాధించినట్లు ప్రిన్సిపాల్ జనగామ అంజిరెడ్డి తెలిపారు. ఎంపీసీ ద్వితీయ సంవత్సరంలో జి.నవజ్యోతి 991, కె.జాష్నిత 991, జి.షైనీషా 988, కె.చందన 988, కె.హారిక 988, ఏ.శ్రావణి 986 మార్కులు సాధించారని వివరించారు. బైపీసీ విభాగంలో ఎస్.ప్రీతి 985, ఎం.వైష్ణవి 985, కనుకుల ఐశ్వర్య 978, పిట్ట అశ్రిత 977 వచ్చాయని తెలిపారు. ఎంపీసీ ప్రథమ సంవత్సరంలో బి.రచన 466, జి.పూజిత 466, ఎం.అక్షిత 466, పి.పూజిత 466, వి.నందిని 466, బి.హాసిని 465, జి.రాజేశ్వరి 465, కె.రిక్షక 465, ఎ.రిషిత 464, ఎ.ప్రసన్న 464, జి.నందిని 464, కె.తేజశ్రీ 462, బైపీసీ ప్రథమ విభాగంలో కె.నవ్య 437, టి.గ్రీష్మశ్రీ 435, కె.అభివర్షిత 433, చందన 432, కె.అక్షయ 432, జి.శ్రీజ 428, ఎం.రిష్మిక 424, టి.హాసిని 424 మార్కులు సాధించినట్లు పేర్కొన్నారు. ఇంటర్‌లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రిన్స్‌పాల్ అభినందనలు తెలిపారు

● పోచమ్మమైదాన్: ఇంటర్మీడియెట్ ఫలితాల్లో మహత్మజ్యోతిరావు పూలే బీసీ వెల్ఫేర్ జూనియర్ కళాశాల (పాకాల కొత్తగూడ) విద్యార్థులు ఇంటర్ ఫలితాలలో అత్యుత్తమ మార్కులు సాధించి జిల్లాలో ప్రథమ స్థానం లో నిలిచారని కళాశాల స్పెషల్ ఆఫీసర్ సుదర్శన్ తెలిపారు. గ్రేటర్ వరంగల్ మూడో డివిజన్ ఆరెపల్లిలోగల మహత్మజ్యోతిరావు పూలే బీసీ వెల్ఫేర్ కళాశాలలో మంగళవారం ఆయన విలేఖరులతో మాట్లాడారు. ఇంటర్ ఫస్ట్‌ఇయర్ ఎంపీసీ, బైపీసీ కోర్సులలో 79 విద్యార్థులకు గాను 78 మందితో 99శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. అదేవిధంగా ఇంటర్ సెకండ్ ఇయర్‌లో 76 మంది విద్యార్థులకుగాను 75 మందితో 99శాతం ఉత్తీర్ణత సాధించినట్లు వెల్లడించారు.

● శంభునిపేట: ఇంటర్ ఫలితాల్లో రంగశాయిపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రతిభ చాటారు. బైపీసీ ద్వితీయ సంవత్సరం విద్యార్థిని అస్రా అంజూమ్ 976 మార్కులతో కాలేజ్ టాపర్‌గా నిలిచింది. ఎంపీసీలో కార్తికేయ 932 మార్కులతో రాణించారు. ప్రథమ సంవత్సరంలో ఎంపీసీలో నందిని 447, బైపీసీలో అల్తియా అనూమ్ 425 మార్కులు సాధించారు. విద్యార్థులను ప్రిన్సిపల్ సంపత్, అధ్యాపకులు అభినందించారు.

సత్తా చాటిన 'ధృవ' కళాశాల


విద్యార్థులను అభినందిస్తున్న ధృవ కళాశాల నిర్వాహకులు

పోచమ్మమైదాన్, ఏప్రిల్ 22, (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఇంటర్మీడియెట్ ఫలితాలలో ధృవ జూనియర్ కళాశాల విద్యార్థులు జిల్లాలోనే ప్రథమ స్థానంలో నిలిచారని కళాశాల ఛైర్మన్ ఆకుల శ్రీనివాస్ తెలిపారు. అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను మంగళవారం వరంగల్ పోచమ్మమైదాన్‌లోని ధృవ కళాశాలలో నిర్వాహకులు అభినం దించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ.. క్రమశిక్షణ కల్గిన విద్యావిధానం, నిష్ణాతులైన అధ్యాపక బృందం, ఒత్తిడి లేని బోధన, అనుభవజ్ఞులైన యాజమాన్యంతో యేటా అత్యుత్తమ ఫలితాలు సాధిస్తున్నట్లు తెలిపారు. ఈ సంవత్సరం ఎంపీసీ మొదటి సంవత్సరంలో అయిషా 467, హిబ్బాఖాన్ 466, సాఫియాహస్నన్ 466, కల్వచర్ల భార్గవి 465 మార్కులు సాధించారని తెలిపారు. బైపీసీ మొదటి సంవత్సరంలో తైసిన్ 435, చిందం ప్రణతి 430, సీఈసీ విభాగంలో ఆయెాషా మీర్జా 491, దొడ్ల రమ్య 487 మార్కులు సాధించినట్లు తెలిపారు. అదేవిధంగా ఎంపీసీ రెండో సంవత్సరంలో శ్రీపాద అనుష్క 982, తంగపండి ఉదయ 980 మార్కులు సాధించారని, బైపీసీలో జువేరియా ఫాతిమ 987, భూక్య సింధు 986, ఉమెజియా హఫ్స 982 మార్కులు సాధించారని, సీఈసీలో రిదామహీన్ 981, టస్కిన్ 980 మార్కులు సాధించినట్లు తెలిపారు. విద్యార్థులను అభినందించిన వారిలో కళాశాల డైరక్టర్లు ఆకుల సంపత్, ఆకుల సతీష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రజతోత్సవ సభను విజయవంతం చేయాలి


43వ డివిజన్‌లో ప్రచారం చేస్తున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

మామునూరు, ఏప్రిల్ 22 (ఆంధ్రజ్యోతి): హనుమకొండ జిల్లా ఎల్కతుర్తిలో ఈ నెల 27వ తేదీన నిర్వహించనున్న బీఆర్ఎస్ రజతోత్సవ బహిరంగ సభకు ప్రజలు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పిలుపునిచ్చారు. మంగళవారం వరంగల్ 43వ డివిజన్‌లో ఆయన పర్యటించి వాడవాడలా తిరుగుతూ సభ వాల్‌పోస్టర్లను అంటించారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి మాట్లాడుతూ.. సభను విజయవంతం చేసి రాష్ట్రానికి పూర్వవైభవం తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు, డివిజన్ నాయకులు పాల్గొన్నారు.

కాలం చెల్లిన ఆహార పదార్థాలు స్వాధీనం


స్వాధీనం చేసుకున్న ఆహారపదార్థాలలతో టాస్క్‌ఫోర్స్ పోలీసులు

వరంగల్ క్రైం, ఏప్రిల్ 22 (ఆంధ్రజ్యోతి): కాలం చెల్లిన ఆహార పదార్థాలపై పక్కా సమాచారం మేరకు ఫుడ్‌సేఫ్టీ అధికారులతో కలిసి దాడులు చేసినట్లు టాస్క్‌ఫోర్స్ ఏసీపీ మధుసూదన్ తెలిపారు. వరంగల్ కరీమాబాద్‌లో స్టార్ అల్లం వెల్లుల్లి పేస్టు తయారీ కేంద్రంపై సోదాలు చేసి రూ.1.24.500 విలువ చేసే అల్లం వెల్లుల్లి పేస్టును స్వాధీనం చేసుకొని గిర్మాజీపేటకు చెందిన నిర్వాహకుడు అబువాజిని ఫుడ్‌సేఫ్టీ అధికారికి అప్పగించామన్నారు. అదే విధంగా కరీమాబాద్‌లోని దయానంద్ ఐస్‌క్రీమ్ కేంద్రంలో తయారీ, గడువు తేదీలు ముద్రించకుండా విక్రయిస్తున్న రూ.94,500 విలువ చేసే సుమారు 9 రకాల ఉత్పత్తులను స్వాధీనం చేసుకొని దేశాయిపేటకు చెందిన యజమాని ఇరుకుళ్ల సదానందంను ఫుడ్‌సేఫ్టీ అధికారి కృష్ణమూర్తికి అప్పగించామన్నారు.

'రాంకీ' చోరీ యూపీ గ్యాంగ్ పనే!

● కారులో వచ్చి రెక్కీ నిర్వహించిన నిందితులు


రాంకీ కాలనీలోకి వెళుతున్న అనుమానిత కారు

మట్టెవాడ, ఏప్రిల్ 22 (ఆంధ్రజ్యోతి): వరంగల్ రాంకీకాలనీలోని ఓ విల్లాలో గత ఆదివారం చోరీకి పాల్పడింది ఉత్తరప్రదేశ్ గ్యాంగ్ పనే అని వరంగల్ సబ్ డివిజన్ పోలీసులు ప్రాథమిక నిర్ధారణకు వచ్చారు. ఆ దిశగా దర్యాప్తు మొదలు పెట్టారు. రాంకీ కాలనీలోకి వచ్చి తాళం వేసి ఉన్న విల్లాలో చొరబడి బంగారు, వెండి వస్తువులతో పాటు నగదును ఎత్తుకెళ్లినట్లు భావిస్తున్నారు. ఏప్రిల్ 20న మధ్యాహ్నం 1.40 నిమిషాలకు రాంకీ కాలనీలోకి కారులో ఎంట్రీ అయిన దుండగులు 2.05 నిమిషాలకు తిరిగి వెళ్లినట్లు సీసీ కెమెరాల్లో రికార్డయింది. ఎవ్వరికీ అనుమానం రాకుండా ఖరీదైన కారులో ఖరీదైన దుస్తులు ధరించి వచ్చారని, కిరాయికి ఉంటున్న రామకృష్ణ ఇంట్లోకి చొరబడి దోపిడీకి పాల్పడ్డారని నిర్ధారణకు వచ్చారు.

● యూపీ గ్యాంగ్ తీరే వేరు..

యూపీకి చెందిన దొంగలు ఖరీదైన కార్లు, ఖరీదైన వస్త్రాలు ధరించి వాహన నెంబర్ ప్లేట్లు మారుస్తూ దొంగతనానికి పాల్పడుతుంటారు. రహదారికి దగ్గరగా ఉండే కాలనీలు, అపార్టుమెంట్లు ఉండే ప్రాంతాల్లో రెక్కీ నిర్వహించి నిమిషాల వ్యవధిలో చోరీ చేస్తారు. వీరు ఐరన్ రాడ్‌లతో తిరుగుతుంటారు. ఎవరైనా తిరగబడితే వారిపై దాడులకు పాల్పడేందుకు వెనుకాడరు. యూపీగ్యాంగ్ వాడిన కారును సీసీ పుటేజీల ద్వారా పోలీసులు గుర్తించారు. దొంగలను పట్టుకునేందుకు గాలింపు చర్యలు చేపడుతున్నారు. వారు ప్రయాణించే కారు ఎటువైపు వెళ్ళిందనే కోణంలో నగర శివారు ప్రాంతాలతో పాటు జాతీయ రహదారులు టోల్ గేట్ల వద్ద సీసీ పుటేజీలను పోలీసులు సేకరించారు. వరంగల్ సబ్ డివిజన్ పోలీసులతో పాటు మిల్స్‌కాలనీ పోలీసులు ప్రత్యేక బృందంగా ఏర్పాడి అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు.

మొక్కలు నాటడం అందరి బాధ్యత

జిల్లా జడ్జి నిర్మల గీతాంబ



కోర్టు ప్రాంగణలో మొక్క నాటుతున్న జిల్లా జడ్జి నిర్మల

వరంగల్ లీగల్, ఏప్రిల్ 22 (ఆంధ్రజ్యోతి): పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యతగా భావించి ప్రతీ ఒక్కరు మొక్కలు నాటాలని వరంగల్ జిల్లా జడ్జి నిర్మల గీతాంబ అన్నారు. మంగళవారం ఆమె జిల్లా కోర్టు ప్రాంగణంలో హనుమకొండ జిల్లా జడ్జి రమేష్‌బాబుతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రోజు రోజుకూ భూగోళంపై హరితవనం తగ్గిపోవడం కొన్ని రకాల జీవరాసులు నశించి పోవడం వల్ల భూతాపం పెరిగిపోతోందని, ఫలితంగా ప్రకృతి సమతుల్యత దెబ్బతిని జీవరాశి మనుగడకు ముప్పు ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. మొక్కలను నాటడం, ఇంకుడు గుంతలను తవ్వడం, నీటి వృథాను అరికట్టడం వంటి చర్యలతో కొంత మేరకైనా భూమిని రక్షించుకోవచ్చని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో వరంగల్, హనుమకొండ జిల్లాల న్యాయ సేవాధికార సంస్థల కార్యదర్శులు ఎ.ప్రదీప్, క్షమా దేశ్‌పాండే, రెండు జిల్లాల బార్ అసోసియేషన్ల అధ్యక్షులు వలుస సుధీర్, పులి సత్యనారాయణ, కార్యవర్గ సభ్యులు, సీనియర్, జూనియర్ మహిళా న్యాయవాదులు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మలేరియా విభాగం జిల్లా అధికారిగా రజని



వరంగల్ మెడికల్, ఏప్రిల్ 22 (ఆంధ్రజ్యోతి): వరంగల్ జిల్లా మలేరియా అధికారిగా కె.రజని బాధ్యతలు స్వీకరించారు. కొద్ది నెలలుగా ఈ పోస్టు ఖాళీగా ఉంది. పదోన్నతిపై వచ్చిన రజిని మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి.సాంబశివరావును మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం జాతీయ కీటక జనిత వ్యాధి నిరోధక కార్యక్రమ పరిధిలోని సబ్ యూనిట్ అధికారులతో సమావేశం నిర్వహించారు. సబ్ యూనిట్ ఆఫీసర్లు విధిగా ల్యాబ్‌లను తనిఖీ చేయాలని, దానిలో పరికరాలు ఉన్నాయా, సిబ్బంది ఉన్నారా, రికార్డులు చక్కగా రాస్తున్నారా అని గమనించాలని కోరారు. హెల్త్ సెంటర్‌లో క్యాలెండర్ ఆక్టివిటీలపై నిఘా పెంచాలని సూచించారు. ఫ్రైడే డ్రైడే కార్యక్రమాలకు హాజరు కావాలన్నారు. ఈ సమావేశంలో సభ్యులు ఆఫీసర్ మాడిశెట్టి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బార్ షాపుల దరఖాస్తుకు 26 వరకు గడువు

వరంగల్ క్రైం, ఏప్రిల్ 22 (ఆంధ్రజ్యోతి): గ్రేటర్ వరంగల్ కార్పొరేషన్ పరిధిలో గతంలో రెన్యూవల్ కాకుండా మిగిలిన 4 బార్ షాపులకు లైసెన్స్ జారీ చేసేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు వరంగల్ అర్బన్ జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి కె.చంద్రశేఖర్ మంగళవారం తెలిపారు. ఆసక్తి గల వ్యక్తులు ఈ నెల 26 తేదీ సాయంత్రం 5 గంటలలోగా జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఆఫీసర్ వరంగల్ అర్బన్ పేరుమీద రూ.లక్ష డీడీ లేదా చలానా ద్వారా చెల్లించి, 3 కలర్ ఫొటోలు, ఆధార్ కార్డు లేదా పాన్ కార్డును కలెక్టరేట్‌లోని జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కార్యాలయంలో లేదా నిట్ సమీపంలోని ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ కార్యాలయంలోనైనా సమర్పించవచ్చన్నారు. దరఖాస్తు ఫారమ్‌లు సమీప ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్‌లో కానీ వెబ్‌సైట్‌లో పొందొచ్చన్నారు. 29వ తేదీన కలెక్టర్ సమక్షంలో డ్రా తీయబడునని, డ్రా తీసే వేదిక త్వరలో ప్రకటిస్తామని. మిగతా వివరాలకు 0870- 2577502, 8712659019, 8712059022 నెంబర్‌లలో సంప్రదించాలన్నారు.

విద్యుత్ సమస్యలపై నేడు 'ఫోన్‌ఇన్'

రాంనగర్, ఏప్రిల్ 22 (ఆంధ్రజ్యోతి): వినియోగదారులు తమ సమస్యలపై ఫిర్యాదు చేసేందుకు బుధవారం ఫోన్‌ఇన్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వరంగల్ సర్కిల్ సూపరింటెండెంట్ కె.గౌతంరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ఫోన్‌ఇన్ కార్యక్రమం ఉంటుందని, వరంగల్ జిల్లా పరిధిలోని వినియోగదారులు 7901628362 నెంబర్‌కు ఫోన్ చేసి తమ సమస్యలను తెలుపవచ్చని ఎస్ఈ పేర్కొన్నారు.

హజ్ యాత్రికులకు వ్యాక్సినేషన్

డీఎంహెచ్‌వో డాక్టర్ సాంబశివరావు


కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న డీఎంహెచ్‌వో సాంబశివరావు

పోచమ్మమైదాన్, ఏప్రిల్ 22, (ఆంధ్రజ్యోతి): జిల్లా నుంచి హజ్ యాత్రకు వెళుతున్న వారికి ఎలాంటి ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా వ్యాక్సిన్ చేసినట్లు జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సాంబశివరావు తెలిపారు. వరంగల్ ఐఎంఏ హాల్‌లో మంగళవారం హజ్ యాత్రికుల అసోసియేషన్ అధ్యక్షుడు సర్వర్ ఘాజీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి డీఎంహెచ్‌వో ముఖ్య అతిథిగా హాజరై వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యాత్రికులు విజయవంతంగా పర్యటన ముగించుకొని ఆరోగ్యంగా తిరిగిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ ప్రకాష్, వైద్యులు ఆచార్య, జునైద్‌ఖాన్, కిరణ్, భరత్‌కుమార్, రహేలా తన్వీర్, డిప్యూటీ డెమో అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రైతులు, కార్మికులకు సౌకర్యాలు కల్పించాలి

ఏఐసీటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి సుంచు జగదీశ్వర్

వరంగల్ సిటీ ఏప్రిల్ 22, (ఆంధ్రజ్యోతి): ఏనుమాముల మార్కెట్‌లో రైతులు, కార్మికులు, సిబ్బందికి తాగునీటితో పాటు చల్లని మజ్జిగ అందుబాటులో ఉంచాలని, చలువ పందిళ్లు వేయాలని ఏఐసీటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి సుంచు జగదీశ్వర్ కోరారు. మంగళవారం ఆయన వ్యవసాయ మార్కెట్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఎండ వేడిమి ఎక్కువగా ఉంటున్నందున ప్రతీ బుధవారం మార్కెట్‌కు సెలవు ప్రకటించాలని డిమాండ్ చేశారు. అంతేగాకుండా మార్కెట్‌లో తక్షణ వైద్యసదుపాయం కల్పించాలని, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని కోరారు.


ఏనుమాముల మార్కెట్‌లో మాట్లాడుతున్న సుంచు జగదీశ్వర్

నిబంధనల మేరకే ఫీజులు

వెటర్నరీ క్లినిక్ హెచ్‌వోడీ అమృత్‌కుమార్

మామునూరు, ఏప్రిల్ 22 (ఆంధ్రజ్యోతి): వరంగల్ ప్రభుత్వ వెటర్నరీ క్లినిక్‌లో యూనివర్సిటీ నిర్ణయించిన ఫీజులు మాత్రమే తీసుకుంటున్నామని, అనధికారికంగా ఎటువంటి ఫీజులు వసూలు చేయడంలేదని వెటర్నరీ క్లినిక్ హెచ్‌వోడి అమృత్‌కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. క్లినిక్‌లో అత్యవసర మందులు లేవని, స్కానింగ్ మిషన్లు కూడా అందుబాటులో లేవని, అందువల్లే బయటికి పంపుతున్నామని స్పష్టం చేశారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ


చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే నాగరాజు

మామునూరు, ఏప్రిల్ 22 (ఆంధ్రజ్యోతి): వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు మంగళవారం వరంగల్ 43వ డివిజన్‌కు చెందిన 9 మంది బాధితులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను తన క్యాంపు కార్యాలయంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎంఆర్ఎఫ్ చెక్కులు పేదలకు వరమని అన్నారు. వర్ధన్నపేట నియోజకవర్గానికి చెందిన 9 మందికి రూ.2,91,000లు చెక్కుల రూపంలో అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు చింత ప్రకాష్, కాంగ్రెస్ నాయకులు అనిల్, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

డ్రంకెన్ డ్రైవ్‌లో 29 మందికి జరిమానా

మట్టెవాడ, ఏప్రిల్ 22 (ఆంధ్రజ్యోతి): మద్యం తాగి వాహనం నడిపిన కేసులో 29 మందికి వరంగల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ అబ్బోజు వెంకటేష్ మంగళవారం రూ. 41,500 జరిమానా, ఏడుగురికి రెండు రోజుల జైలుశిక్ష విధించారు. ఇదే కేసులో వరంగల్ చెన్నారావుపేటకు చెందిన ధరంసోతు యోగేశ్వర్, హుస్నాబాద్‌కు చెందిన బైరి నరసింహ, ఖిలావరంగల్‌కు చెందిన పాశం నాగార్జున, మహారాష్ట్రకు చెందిన పాలే మహేశ్, రంగశాయిపేటకు చెందిన బానోతు శ్రీను, మంచిర్యాలకు చెందిన వడ్డెపల్లి శ్రీనివాస్, ములుగుకు చెందిన మహ్మద్ రియాజ్‌లకు రెండు రోజుల జైలుశిక్ష విధించారు. వీరిని హుజురాబాద్ సబ్‌జైలుకు తరలించారు. అదేవిధంగా లైసెన్స్ లేకుండా వాహనం నడిపిన ముగ్గురికి రూ. 2000 జరిమానా విధించారని ట్రాఫిక్ సీఐ రామకృష్ణ తెలిపారు.

ఆర్ఎంపీపై కేసు నమోదు

వరంగల్ మెడికల్, ఏప్రిల్ 22 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ వైద్య మండలి రిజిస్ట్రార్ దండెం లాలయ్య, ఛైర్మన్ డాక్టర్ కె.మహేశ్ కుమార్‌ల ఫిర్యాదు మేరకు వరంగల్ మట్టెవాడ పోలీసులు నకిలీ ఆర్ఎంపీ బి.జ్ఞానేశ్వర్‌పై కేసు నమోదు చేశారు. టీజీఎంసీ అధికారుల తనిఖీలో రామన్నపేట ప్రాంతంలో బి.జ్ఞానేశ్వర్ అనే ఆర్ఎంపీ వైద్యపరమైన అర్హతలేకున్నా కూడా ప్రజలకు స్టెరాయిడ్స్ యాంటీబయోటిక్స్‌ను అనధికారికంగా ఇస్తున్నట్లు గుర్తించారు. ఎన్ఎంసీ చట్టం 34,35, టీఎస్ఎంపీఆర్ చట్టం 22కు వ్యతిరేకంగా ఉండటంతో మట్టెవాడ పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు అయింది. నకిలీ వైద్యులపై ఫిర్యాదుల కోసం వాట్సాప్ 9154382727 నెంబరుకు సమాచారం అందించాలని తెలంగాణ వైద్య మండలి అధికారి వైస్ ఛైర్మన్ డాక్టర్ జి.శ్రీనివాస్ సూచించారు.


దేవునూరి గుట్టల్లో ధరిత్రి దినోత్సవం

హనుమకొండ, ఏప్రిల్ 22 (ఆంధ్రజ్యోతి): 55వ ధరిత్రి దినోత్స వాన్ని మంగళవారం ధర్మసాగర్ మండలం దేవునూరులో పర్యావర ణ పరిరక్షణ వేదిక, జనవిజ్ఞాన వేదిక ఘనంగా నిర్వహించాయి. తెలుత పర్యావరణ ఐక్యవేదిక, జనవిజ్ఞాన వేదిక ప్రతినిధులు విశ్రాంత జిల్లా అటవీ అధికారి కాజీపేట పురుషోత్తం, టి.శ్రవణ్ కుమార్, వ్యవసాయాధికారి టి.ప్రశాంత్, వి.శ్రీనివాస్, ఎస్పీ కమలాకర స్వామి, అటవీ బీట్ అధికారి రత్‌లాల్ దేవునూరి గుట్టల్లో నడక చేపట్టారు. ఊటీని తలపించే ఇనుపరాతి గట్టు ప్రాంత అటవీ ప్రాం తం లూటీకి గురికాకుండా గ్రామ ప్రజలే కాపాడు కోవాలని సంస్థ ప్రతినిధులు కోరారు. అనంతరం పర్యావరణపై దేవునూరు ఉన్నత పాఠశాల విద్యార్థులకు పోస్టర్ తయారీ, నినాదాలు, ఉపన్యాస పోటీ లను నిర్వహించారు. బహుమతులు ప్రదానం చేశారు. ప్రకృతి రసా యన శీతలపానీయాలు మానివేయాలని, వాటిని పూర్తిగా బహిష్క రించాలని వక్తలు కోరారు. వేసవిలో తీసుకోవలసిన జాగ్రత్తలపై ముద్రించి కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం దేవునూరు ఉన్నత పాఠశాలలో జరిగిన పర్యావరణ పరిరక్షణ, భూగ్రహ పరిర క్షణ కోసం అవగాహన కల్పించడంతో పాటు విద్యార్థులతో పర్యావ రణ పరిరక్ష ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యా యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

28 నుంచి కేయూ డిగ్రీ సెమిస్టర్ పరీక్షలు

- తాజా షెడ్యూల్‌ను ప్రకటించిన అధికారులు
- ప్రైవేట్ కళాశాలలు 25లోగా ఫీజులు చెల్లించాలి..
- కేయూ పరీక్షల నియంత్రణాధికారి ప్రొఫెసర్ కట్ల రాజేందర్

7



ఇంటర్ ఫలితాల్లో బాలికలే టాప్

- వరంగల్ జిల్లాలో సెకండియర్‌లో 69.4, ఫస్టియర్‌లో 58.18శాతం
- హనుమకొండలో సెకండియర్‌లో 73.41, ఫస్టియర్‌లో 69.89శాతం
- ప్రభుత్వ విద్యా సంస్థల్లోనూ మెరిసిన విద్యా కుసుమాలు



వరంగల్ ఎడ్యుకేషన్, ఏప్రిల్ 22 (ఆంధ్రజ్యోతి): ఇంటర్మీడియెట్ పరీక్షల ఫలితాల్లో వరంగల్, హనుమకొండ రెండు జిల్లాల్లోనూ బాలికలే పైచేయి సాధించారు. మంగళవారం ప్రకటించిన ఫలితాల్లో రెండు జిల్లాల్లో ప్రైవేటు విద్యాసంస్థలతో పాటు ప్రభుత్వ విద్యాసంస్థల్లోనూ విద్యార్థులు మెరుగైన మార్కులు సాధించారు. హసన్‌పర్తిలోని టీఎస్సార్జేసీతో పాటు హనుమకొండలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, రెండు జిల్లాల్లోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాల(కేజీబీవీ) విద్యార్థినులు మెరుగైన ఫలితాలు సాధించారు.

వరంగల్ జిల్లాలో ఇలా..

వరంగల్ జిల్లాలో ఫస్టియర్ జనరల్ విభాగంలో మొత్తం 4,967 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా, 2,890మంది 58.18 శాతంతో ఉత్తీర్ణత సాధించారు. ఇక వొకేషనల్ విభాగంలో 847 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా, 478మంది 56.43 శాతంతో ఉత్తీర్ణత సాధించారు. ఇందులో బాలురు 1978 మందికి గాను 851 మంది ఉత్తీర్ణులు కాగా, 2989 మంది బాలికలకు గాను 2039 మంది ఉత్తీర్ణులై ప్రథమ స్థానంలో నిలిచారు. ఇక సెకండియర్ జనరల్ విభాగంలో 4,743 మంది పరీక్షలకు హాజరు కాగా 3,239 మంది 69.4 శాతంతో ఉత్తీర్ణులయ్యారు. ఇక వొకేషనల్ విభాగంలో 658 మందికి గాను 417 మంది 63.37 శాతంతో ఉత్తీర్ణత సాధించారు. అయితే 1866 మంది బాలురు పరీక్షలు రాయగా అందులో 1029 మంది ఉత్తీర్ణత సాధించగా, 2877 మంది బాలికలు పరీక్షలు రాసి 2263 మంది 78.66 శాతంతో ఫలితాల్లో ముందంజలో ఉన్నారు. అయితే గత ఏడాది వరంగల్ జిల్లాలో మొత్తం 62 శాతం మంది ఉత్తీర్ణత సాధించగా ఈ ఏడాది 7.4 శాతం మంది విద్యార్థులు అదనంగా ఉత్తీర్ణత సాధించడంతో 69.4 శాతానికి ఫలితాలు పెరిగాయి.

హనుమకొండ జిల్లాలో..

హనుమకొండ జిల్లాలో ఫస్టియర్ జనరల్ విభాగంలో మొత్తం 18,397 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 12,857 మంది 69.89 శాతంతో ఉత్తీర్ణత సాధించారు. వొకేషనల్ విభాగంలో 1146 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 744 మంది 64.92 శాతంతో ఉత్తీర్ణత సాధించారు. 9,600 మంది బాలురు పరీక్షలు రాయగా, 6,084 మంది ఉత్తీర్ణులు కాగా, 8,797 మంది బాలిలకలకు గాను 6773 మంది ఉత్తీర్ణులై ప్రథమ స్థానంలో నిలిచారు. ఇక సెకండియర్ జనరల్ విభాగంలో 17,587 మంది పరీక్షలకు హాజరు కాగా 12,912 మంది 73.41శాతంతో ఉత్తీర్ణులయ్యారు. ఇక వొకేషనల్ విభాగంలో 892 మందికి గాను 689 మంది 77.24 శాతంతో ఉత్తీర్ణత సాధించారు. అయితే 9,047 మంది బాలురు పరీక్షలు రాయగా అందులో 6,180 మంది ఉత్తీర్ణత సాధించగా, 8,540 మంది బాలికలు పరీక్షలు రాసి 6,732 మంది 78.83 శాతంతో ఫలితాల్లో ముందంజలో ఉన్నారు. అయితే గత ఏడాది హనుమకొండ జిల్లాలో మొత్తం 73.23 శాతం మంది ఉత్తీర్ణత సాధించగా ఈ ఏడాది స్వల్పంగా ఉత్తీర్ణత పెరిగి 73.41 శాతానికి చేరుకుంది.

ప్రభుత్వ విద్యా సంస్థల్లో...

రెండు జిల్లాల్లో ప్రైవేటు విద్యా సంస్థలతో పాటు పోటీ పడి ప్రభుత్వ విద్యాసంస్థలు మెరుగైన ఉత్తీర్ణత సాధించాయి. హనుమకొండ జిల్లా హసన్‌పర్తిలోని టీఎస్సార్జేసీ విద్యార్థులు ఉత్తమ మార్కులు సాధించారు. ఎంపీసీ సెకండ్ ఇయర్‌లో సి.గౌతమి 993, బి.శ్రావణి 993 మార్కులు సాధించారు. బైపీసీ విభాగంలో సీహెచ్.ధనలక్ష్మి 992 మార్కులు సాధించగా ఎస్.దీప్తి 991 మార్కులు సాధించారు. ఫస్టియర్ ఎంపీసీలో ఎం.తస్విజ 468 మార్కులు సాధించగా, ఎం.సహశ్రీ 457 మార్కులు, బైపీసీలో ఎ.కారుణ్య 437 మార్కులు సాధించగా, బి.వెన్నెల 436 మార్కులు, ఎంఈసీలో వి.సంకీర్తన 494 మార్కులు సాధించారు. వరంగల్ జిల్లాలోని సంగెం, వర్ధన్నపేట కేజీబీవీల్లో విద్యార్థులు 100 శాతం ఉత్తీత సాధించారు. హనుమకొండ జిల్లాలో ఆత్మకూరు, ఎల్కతుర్తి కేజీబీవీ విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించారు. కమలాపూర్ కేజీబీవీ ఎంపీసీ ఫస్టియర్ విద్యార్థిని సీహెచ్.దివ్య 466 మార్కులు సాధించగా, హసన్‌పర్తి కేజీబీవీ ఎంపీహెచ్‌డబ్ల్యు ఫస్టియర్ విద్యార్థిని జె.సాయిప్రియ 497 మార్కులు సాధించారు. వరంగల్ జిల్లా చెన్నారావుపేట కేజీబీవీ ఎంపీహెచ్‌డబ్ల్యు ఫస్టియర్ విద్యార్థిని పాలకుర్తి ఐశ్వర్య 495 మార్కులు సాధించారు.

మే 22 నుంచి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు

ఫలితాల్లో అనుత్తీర్ణత సాధించిన విద్యార్థులకు మే 22 నుంచి అడ్వాన్స్‌డ్ పరీక్షలు నిర్వహించనున్నారు. ఇక రీకౌంటింగ్, రీవాల్యుయేషన్‌కు దరఖాస్తు చేసుకునేందుకు ఇంటర్‌బోర్డు విద్యార్థులకు వారం పాటు సమయాన్ని ఇచ్చింది.

మహిళా సాధికారత కమిటీలో ఎంపీ కావ్య



హనుమకొండ, ఏప్రిల్ 22 (ఆంధ్రజ్యోతి): పార్లమెంట్ సభ్యులతో కలిసి ఏర్పాటు చేసిన మహిళా సాధికారత కమిటీలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య సభ్యురాలిగా నియమితులయ్యారు. ఈ మేరకు లోక్‌సభ సెక్రెటరీ జనరల్ ఉత్పల్ కుమార్‌సింగ్ ఒక బులిటెన్ విడుదల చేశారు. కమిటీ ఛైర్‌పర్సన్‌గా దగ్గుబాటి పురందేశ్వరి నియమితులయ్యారు. లోక్‌సభ నుంచి లవ్లీ ఆనంద్ మరో 17 మంది సభ్యులు ఉన్నారు. రాజ్యసభ నుంచి సంగీతా బల్వంత్ సహా 9 మంది సభ్యులు ఉన్నారు. కమిటీలోని మిగతా సభ్యులు డీకే అరుణ, హర్సిమ్రత్ కౌర్ బాదల్, శోభనాబెన్ మహేంద్రసిన్హ బారేయా, ఇఖ్రా చౌదరి, క్రితి దేవ్ దెబరామన్, ప్రియాంక సతీష్ జర్కిహోలీ, జ్యోత్స్న చరణ్‌దాస్ మహంత్, హేమీ మాలిని, మహిహా కుమారి మెర్వార్, దేల్కర్ కలాబేన్ మోహన్‌బాయి, ఆర్ సుధ, శతాబ్ది రాయ్, హిమాద్రి సింగ్, డాక్టర్ రాణి శ్రీకుమార్, స్మిత ఉదయ్ వాగే ఉన్నారు, ఇంకా రెండు ఖాళీలు ఉన్నాయి.

ప్రభుత్వ బడులను కాపాడాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదే

వర్ధన్నపేట రూరల్(పర్వతగిరి), ఏప్రిల్ 22(ఆంధ్రజ్యోతి) : గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ బడులను కాపాడుకోవాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపైనే ఉందని వరంగల్ ఖమ్మం, నల్లగొండ ఉమ్మడి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగిళి శ్రీపాల్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని బూర్గుమళ్లలో జరిగిన హెచ్ఎం మడత శ్రీనివాస్ పదవీ విరమణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా హెచ్ఎం శ్రీనివాస్ దంపతులను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో పీఆర్టీయూ వరంగల్ జిల్లా అధ్యక్షుడు ఈదునూరి రవీందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి మహ్మద్ అబ్దుల్ గఫార్, రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షుడు రాపోలు యాకయ్య, నెక్కొండ మండల అధ్యక్షుడు మాలోతు ప్రతాప్ సింగ్, ప్రధాన కార్యదర్శి కర్ర యాకూబ్‌రెడ్డి, పర్వతగిరి మండల అధ్యక్షుడు భూక్యా రాములు, ప్రధాన కార్యదర్శి నాగేశ్వర్‌రావు, వివిధ మండలాల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.



బూర్గుమళ్లలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ పింగిళి శ్రీపాల్‌రెడ్డి

నాటిన ప్రతీ మొక్కను రక్షించాలి



రోడ్లకు ఇరువైపులా మొక్కలను పరిశీలిస్తున్న కృష్ణమాచారి

గీసుగొండ, ఏప్రిల్ 22(ఆంధ్రజ్యోతి): నాటిన ప్రతీ మొక్కను క్షేత్రస్థాయి సిబ్బంది సంరక్షించాలని భద్రాద్రి జోన్ ఫ్లైయింగ్ స్క్వాడ్ డీఎఫ్‌వో కృష్ణమాచారి అన్నారు. హరితహారంలో నాటిన మొక్కలను ఆయన మంగళవారం పరిశీలించారు. మచ్చాపూర్ నుంచి లక్ష్మీపురం, మచ్చాపూర్ నుంచి మనుగొండ, కొమ్మాల నుంచి ఎలుకుర్తి వరకు గల ఆర్అండ్ బీ రోడ్లకు ఇరువైపులా 3800 మొక్కలు నాటినట్లు చెప్పారు. డీఆర్ వో శ్రీనివాస్‌రెడ్డి, ఎఫ్ఆర్‌వోలు మధుసూదన్ రెడ్డి, సందీప్‌రెడ్డి, ఎఫ్ఎస్‌వో జగ్గయ్య, పోశాలు, బీట్ ఆఫీసర్ సమ్మయ్య పాల్గొన్నారు.

భూ భారతితో భూ సమస్యలకు పరిష్కారం

నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

ఖానాపురం, ఏప్రిల్ 22 (ఆంధ్రజ్యోతి): రైతుల భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం భూ భారతి చట్టం తీసుకొచ్చిందని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో భూ భారతిచట్టంపై రైతులకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఎమ్మెల్యేతో పాటు కలెక్టర్ సత్యశారద పాల్గొన్నారు. ఖానాపురం మండలంలోని 14 రెవెన్యూ గ్రామా ల పరిధిలో 28268 ఎకరాల్లో పంటలు సాగవుతున్నా కేవ లం 11వేల ఎకరాలకు సంబంధించి 8650 మంది రైతు లకు మాత్రమే పట్టాలు ఉన్నాయని ఎమ్మెల్యే తెలిపారు. 4200 మంది రైతులు పట్టాపాసు పుస్తకాలకోసం దరఖా స్తులు చేసుకున్నారని, వీరందరి సమస్యల పరిష్కారం కోసం భూ భారతి చట్టం దోహద పడుతుందన్నారు. ఇటీవల కురిసిన అకాల వర్షాలతో పంటలకు దెబ్బతిన్న రైతులను ఆదుకుంటా మని ఎమ్మెల్యే తెలిపారు. పంట నష్టంపై వ్యవసాయ శాఖమంత్రి తుమ్మల నాగేశ్వరరావు దృష్టికి తీసుకెళ్లడం జరగిందని, అధికారుల నివేదిక ఆధా రంగా నష్టపోయిన రైతులను ఆదుకుంటామన్నారు. అనంతరం కలెక్టర్ సత్యశారద మాట్లాడుతూ ధరణీ ఫోర్టల్‌లో లేని అనేక సమస్యలకు భూ భారతి చట్టం ద్వార పరిష్కారం లభించనుందన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యరాణి, ఆర్డీవో ఉమారాణి, నర్సంపేట ఏఎంసీ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్, వైస్ చైర్మన్ శాఖ మూరి హరిబాబు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యడ్ల జగన్మోహన్‌రెడ్డి, తహసీల్దార్ కిరణ్‌కుమార్, ఎంపీడీవో సునిల్ కుమార్ ఏడీఏ దామోదర్‌రెడ్డి, ఏవో శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మాధవరెడ్డి

● చెన్నారావుపేట : రైతుల భూ సమస్యల పరిష్కారం కోసమే భూ భారతిని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకరావడం జరిగిందని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని రైతు వేదిక ప్రాగంణంలో రైతులకు భూ భారతి చట్టంపై అవగాహన సమావేశంను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని 11 రెవెన్యూ గ్రామాలల్లోని రైతులకు గత ప్రభుత్వంలో ధరణిలో ఏర్పడ్డ తప్పులను సవిరంచడం జరిగిందన్నారు. 29 వేల 259 ఎకరాలను రైతు లు సాగు చేయడం జరుగుతుందన్నారు. వాటిలో 17వేల 685 ఎకరాలకు నట్టా భూములుగా గుర్తించటం జరిగందన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సత్యశారధ, అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి ఆర్‌డీవో ఉమారాణి, ఏడీఏ దమోదర్‌రెడ్డి, తహశీల్దార్ ఫణికుమార్, ఎంపీడీవో శ్రీవాణి, మార్కెట్ కమిటీ చైర్మన్ పాలా యి శ్రీనివాస్, మండల ప్రత్యేక అధికారి బాలకృష్ణ పాల్గొన్నారు.

నేడు అవగాహన సదస్సు

వర్ధన్నపేట, ఏప్రిల్ 22 (ఆంధ్రజ్యోతి) : వర్ధన్నపేట పట్టణంలోని బ్లాక్ ఆఫీస్ దగ్గరలో ఉన్న ఏబీఎస్ ఫంక్షన్ హాల్‌లో నేడు భూ భారతి చట్టంపై అవగాహన సదస్సు నిర్వహిస్తున్నామని వర్ధన్నపేట మండల వ్యవసాయ అధికారి విజయ్‌కుమార్ తెలిపారు. ఈ సదస్సుకు వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, జిల్లా కలెక్టర్ సత్యశారదతో పాటు ఇతర జిల్లాస్థాయి అధికారులు హాజరవుతున్నరని తెలిపారు. రైతులు అందరు అదికసంఖ్యలో పాల్గొని అవగహన కార్యక్రమాన్ని ఉపయోగించుకోవాలని తెలిపారు. పలువురు తమ సదేహాలను నివృత్తి చేసుకోవాలని అన్నారు.

నాగేంద్రుడికి కోటి పుష్పాలంకరణ పూజలు

గీసుగొండ, ఏప్రిల్ 22(ఆంధ్రజ్యోతి): మండలంలోని ఊకల్ నాగ సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయంలో చైత్రమాసం వసంతర రుతువును పురస్కరించుకొని మంగళవారం నాగేంద్రుడికి కోటి మల్లెపుష్పాలతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు ఉదయం నుంచే పెద్ద ఎత్తున ఆల యానికి చేరుకొని పుట్ట అలంకరణ చేసి అందులో పాలు పోసి మొ క్కులు చెల్లించుకున్నారు. ఆలయ ప్రధాన అర్చకులు సముద్రాల సుదర్శనా చార్యులు, శ్రీహర్షచార్యులు, ఆలయ కమిటీ చైర్మన్ మాచినపెల్లి బాబురావు, కొత్తగట్టు రాజేందర్, రమేష్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.



కోటి మల్లెపూల అలంకరణలో నాగేంద్రుడు

టాటా ఏస్‌ను ఢీ కొట్టిన లారీ

వర్ధన్నపేట, ఏప్రిల్ 22(ఆంధ్రజ్యోతి) : ఆగి ఉన్న టాటా ఏసీ వాహనాన్ని లారీ ఢీకొట్టిన సంఘటన వర్ధన్నపేట పట్టణ శివారు వరంగల్- ఖమ్మం జాతీయ రహ దారి పక్కన భవానికు ంట తండా సమీపంలో మంగళవారం చోటు చేసు కుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం తూర్పు గోదావరి జిల్లా అమలపురం నుంచి కామరెడ్డికి కొబ్బరికాయల లోడుతో వెళుతున్న టాటా ఏస్ వాహనం టైరు పగలడంతో భవానికుంట తండా సమీపంలో పక్కకు నిలిపివేశారు. ఈ క్రమంలో వేగంగా వచ్చిన లారీ అదుపు తప్పి కొబ్బరికాయల లోడుతో ఉన్న టాటా ఏస్ వాహనాన్ని బలంగా ఢీకొట్టడంతో వాహనం దెబ్బతింది. అందులో ఉన్న కొబ్బరికాయలు రోడ్డుపై చెల్లాచెదురుగా పడ్డాయి. వాహనదారులు, తండావాసులు కొబ్బరికాయలను బస్తాలలో తీసుకుని వెళ్లారు.



చెల్లాచెదురుగా పడి ఉన్న కొబ్బరికాయలు

పార్టీలో కష్టపడేవారికి సముచిత స్థానం

నర్సంపేట, ఏప్రిల్ 22 (ఆంధ్రజ్యోతి) : పార్టీపటిష్టత కోసం అహర్నిశలు కష్టపడే నాయకులు, కార్యకర్తలకు పార్టీలో సముచిత స్థానం ఉంటుందని బీజేపీ జిల్లా కౌన్సిల్ సభ్యుడు , పట్టణ ప్రచార ప్రభావి దుంకదువ్వ రంజిత్ అన్నారు. పూర్తిస్థాయి పార్టీ పట్టణ కమిటీని ఏర్పాటు చేయడానికి బీజేపీ జిల్లా ప్రధానకార్యదర్శి గోగుల రాణా ప్రతాప్‌రెడ్డి సూచన మేరకు పట్టణంలోని పార్టీ కార్యాలయంలో మంగళవారం జరిగిన సమావేశానికి ఆయన ముఖ్యతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ బీజేపీ క్రమ శిక్షణగలపార్టీ అని సామాన్యకార్యకర్తలను నాయకులుగా, ప్రజా ప్రతినిదులుగా ఎదగడానికి అవకాశాలు కల్పించే పార్టీ అని ఆయన అన్నారు. రాబోయే మునిసిపల్ ఎన్నికల్లో కాషాయజెండా ఎగురవేయడానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని ఆయన సూచించారు. కార్యకర్తలకు అండగా పార్టీ ఉంటుందన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు పొదిల రాంచందర్, గోల్యానాయక్, కూనమల్లపృథ్వీరాజ్, శీలంసత్య నారాయణగౌడ్, దుగ్యాల సమ్మయ్య, మహిళానాయకురాలు సూత్రపు సరిత, సంధ్యారాణి, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు కొంకీస విఘ్నేష్‌గౌడ్, అచ్చ దయాకర్,కందికొండ శ్రీని వాస్, రవీంద్రచారి, ఠాకూర్‌విజయ్‌సింగ్, శివాంజన్‌సింగ్ తదితరు లు పాల్గొన్నారు.

● ఖానాపురం : బీజేపీ బలోపేతానికి ప్రతీ కార్యకర్త కృషిచేయాలని ఆ పార్టీ మండల ప్రచార ప్రభావి బాల్నె జగన్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షుడు రాధారపు అశోక్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతీ కార్యకర్త క్రమశిక్షణతో పనిచేసి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మండలంలోని అన్ని గ్రామాల్లో కాషాయ జెండా ఎగిరేవిధంగా పనిచేయాలన్నారు. బీజేపీతోనే అభివృద్ధి సాధ్యమని తెలిపారు. కార్యక్రమంలో జల్లి మధు, తవుటి రమేష్, లింగబత్తుల యాకసాయన్న, కొరిటాల శ్రీను, మం డవ కనకదుర్గ, కలకోట సహదేవ్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



కౌన్సిల్ సభ్యుడు రంజిత్‌ను సన్మానిస్తున్న బీజేపీ నాయకులు

కొనుగోలు కేంద్రాల్లో అన్ని పరికరాలు అందుబాటులో ఉండాలి

రాయపర్తి, ఏప్రిల్ 22(ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అన్ని పరిక రాలు అందుబాటులో ఉండాలని సెర్ఫ్ రాష్ట్ర ప్రాజె క్టు మేనేజర్ శ్రావణ్ కు మార్ సూచించారు. మం గళవారం మండలంలోని పెర్కవేడు గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేం ద్రంలో ఉన్న ప్రొక్యూర్‌మెంట్ పరికరాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసు కోవాలన్నారు. ప్యాడి క్లీనర్ పనితీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేసిన ఆయన మహిళలను అభినందించారు. ఏపీఎం అశోక్, కిరణ్ కుమార్, భాగ్యలక్ష్మి, వీవోఏలు పాల్గొన్నారు.



కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న సెర్ఫ్ స్టేట్ ప్రాజెక్టు మేనేజర్ శ్రావణ్ కుమార్

నేడు వాహనాలకు వేలం పాట

నర్సంపేట టౌన్, ఏప్రిల్ 22(ఆంధ్రజ్యోతి): నర్సంపేట ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో వివిధ కేసుల్లో పట్టుబడిన వాహనాలకు నేడు(బుధవారం) నర్సంపేట ఎక్సైజ్ స్టేషన్ ఆవరణలో వేలం పాట నిర్వహించనున్నట్లు ఎక్సైజ్ సీఐ నరేష్‌రెడ్డి మంగళవారం తెలిపారు. వరంగల్ రూరల్ ఎక్సైజ్ అధికారి అరుణ్‌కుమార్ ఆదేశాల మేరకు ఏఈఎస్ మురళీధర్ సమక్షంలో వేలం పాట జరుగుతుందని తెలిపారు. ఆసక్తి కలిగిన వారు బుధవారం ఉదయం 9గంటలకు ఆధార్ కార్డు జిరాక్స్ ప్రతితో హాజరు కావాలని తెలిపారు.

విప్లవకారుల పక్షాన ప్రజలు నిలబడాలి

నర్సంపేట టౌన్, ఏప్రిల్ 22(ఆంధ్రజ్యోతి): సామ్రాజ్యవాద అను కూల విధానాలకు వ్యతిరేకంగా అణగారిన వర్గాలకు మద్దతుగా పోరాడుతున్న విప్లవకారుల పక్షాన బడుగు, బలహీన వర్గాల ప్రజలు నిలడాల్సిన అవసరం ఉందని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం. శ్రీనివాస్ అన్నారు. పట్టణంలోని సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీ కార్యాలయం ఆవరణలో లెనిన్ జయంతి సందర్భంగా సీపీఐ (ఎంఎల్) ఆవిర్భావ దినోత్సవాన్ని మంగళవారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా పార్టీ అరుణ పతాకాన్ని ఎగురవేశారు. పార్టీ డివిజన్ కార్యదర్శి ఎలకంటి రాజేందర్, మల్లన్న, వెంకటస్వామి, పీవోడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి పూలక్క తదితరులు పాల్గొన్నారు.



కార్యాలయం ఆవరణలో పతాకాన్ని ఆవిష్కరిస్తున్న పార్టీ నాయకులు

కొనసాగుతున్న దీక్షలు

నర్సంపేట, ఏప్రిల్ 22 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని అంబేద్కర్ నగర్ కాలనీవాసులకు ఇంటినంబర్లు, కరెంట్, తాగునీరు తదితర కనీససౌకర్యాలు కల్పించాలని కోరుతూ పట్టణంలోని పాత తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో ఎంఎస్పీ, డీబీడీపీఎస్ ఆధ్వర్యంలో గుడిసెవాసులు చేపట్టిన దీక్షలు మంగళవారం నాటికి 29వ రోజుకు చేరాయి. ఈ దీక్షా శిబిరం వద్ద లెనిన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి ఎంఎస్పీ జిల్లా అధ్యక్షుడు కల్లెపెల్లి ప్రణయదీప్, ప్రజాదండోరా జాతీయ అధ్యక్షుడు అందె రవి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్య క్రమంలో గుంపుల మాలతిలత, మల్లికాంబ, స్వరూప. స్వప్న, రవళి, లావణ్య, నిర్మల, కవిత, కౌసల్య, నీరజ, విజయ తదితరులు పాల్గొన్నారు.

రజతోత్సవ సభను జయప్రదం చేయాలి

రాయపర్తి, ఏప్రిల్ 22(ఆంధ్రజ్యోతి) : ఈనెల 27న ఎల్కతుర్తిలో నిర్వహించబోయే బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సూచించారు. మంగళవారం మండలకేంద్రంలోని బీఆర్ఎస్‌పార్టీ ముఖ్య నాయకులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయపర్తి మండలం నుంచి భారీ సంఖ్యలో ప్రజలను తరలించేలా సన్నాహాలు చేయాలన్నారు. మాజీ ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, మాజీ జడ్పీటీసీ రంగుకుమార్, మండల పార్టీ అధ్యక్షు డు మునావత్ నర్సింహనాయక్ తదితరులు పాల్గొన్నారు.

భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాలి

సంగెం, ఏప్రిల్ 22(ఆంధ్రజ్యోతి) : రాహుల్ గాంధీ చేపట్టిన జూడో యాత్ర స్ఫూర్తితో రాజ్యాంగాన్ని కాపాడుకునేందుకు ప్రతీ ఒక్కరు పాటుపడాలని కాంగ్రెస్ పార్టీ మండలశాఖ అధ్యక్షుడు చోల్లేటి మాధవరెడ్డి చెప్పారు. మంగళవారం మండలంలోని వెంకటాపురం గ్రామంలో మండల పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన జైబాపు జైబీమ్, జై సంవిధాన్ కార్యక్రమాన్ని మండల ఇన్‌చార్జి మస్తాని యాకూబ్‌తో కలిసి ప్రత్యేక ర్యాలీతో నిర్వహించారు. కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మెట్టుపల్లి రమేష్,మార్కెట్ కమిటీ డైరక్టర్ అచ్చనాగరాజు, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బిక్క రెడ్డి సంధ్య, నాయకులు విలాగసారం వెంకటేశ్వర్లు, కాగితాల జగన్నాథచారి, ఎండీ పాష, గోపతి రవి తదితరులు పాల్గొన్నారు.



వెంకటాపూరం గ్రామంలో ప్రతిజ్ఞ చేస్తున్న కార్యకర్తలు

పోలీసుల అదుపులో బీఆర్ఎస్ నాయకులు

ఖానాపురం, ఏప్రిల్ 22 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులను పోలీసులు ముందస్తుగా అదుపులోకి (నిర్బంధంలోకి) తీసుకున్నారు. మంగళవారం మండల కేంద్రంలో భూ భారతి చట్టంపై నిర్వహించిన అవగాహన సదస్సుకు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డితో పాటు కలెక్టర్ సత్యశారద, జిల్లా ఉన్నతస్థాయి అధికారులు హాజరయ్యారు. కాగా ఇటీవల కురిసిన అకాల వర్షాలతో పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలని జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం ఇచ్చేందుకు బీఆర్ఎస్ నాయకులు సిద్ధమవుతుండగా శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా పోలీసులు బీఆర్ఎస్ నాయకులైన మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాశ్‌రావు, మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ బత్తిని శ్రీనివాస్‌గౌడ్, ఆబోతు అశోక్‌తో పాటు పలువురిని అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ ప్రకాశ్‌రావు, బత్తిని శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ మండలంలో ఇటీవల కురిసిన అకాల వర్షాల వల్ల 25వేల ఎకరాల్లో పంట నష్టం జరిగి రైతులు ఇబ్బందుల్లో ఉంటే రైతులను ఆదుకోవాలని అధికారుల దృష్టికి తీసుకెళ్లినా స్పందించకపోవడంతో ధర్నాలు, రాస్తారోకోలు చేపట్టినా స్పందన లేదన్నారు. దీంతో మంగళవారం మండలంలో పర్యటిస్తున్న కలెక్టర్ సత్యశారదకు వినతిప్రతం ఇచ్చేందుకు సిద్ధమౌతున్న బీఆర్ఎస్ నాయకులను పోలీసులు ముంద స్తుగా అదుపులోకి తీసుకోవడం అన్యాయమన్నారు. రైతులను ఆదుకోని ప్రభుత్వానికి గుణపాఠం చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు.

ఘనంగా ధరిత్రి దినోత్సవ వేడుకలు

నర్సంపేట టౌన్, ఏప్రిల్ 22(ఆంధ్రజ్యోతి): నర్సంపేట మండలంలోని రాజుపేట గ్రామంలోని ప్రభుత్వ హైస్కూల్‌లో ప్రపంచ ధరిత్రి దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్తమ సామాజిక సేవా అవార్డు గ్రహీత ఎర్రబోయిన రాజశేఖర్, పాఠశాల హెచ్ఎం మంగ్యానాయక్ ఆధ్వర్య ంలో పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సురేష్, భిక్షపతి, నళిని, వీరన్న, సురేందర్, స్వయం కృషి స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి బెజ్జంకి ప్రభాకర్ పాల్గొన్నారు. అలాగే నర్సంపేట పట్టణంలోని విజడమ్ హైస్కూల్‌లో డైరెక్టర్, ప్రిన్సిపాల్ జావెద్ ఆధ్వర్యంలో ప్రపంచ ధరిత్రి దినోత్సవం సందర్భంగా పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు.

ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య



వర్ధన్నపేట పట్టణంలో బడిబాట నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు

వర్ధన్నపేట, ఏప్రిల్ 22 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య అందుతుందని వర్ధన్నపేట ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బ్యూలబేట్రాస్ అన్నారు. మంగళవారం ఉపాధ్యాయ బృందంతో కలిసి వర్ధన్నపేట పట్టణంలోని ఫిరంగిగడ్డలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ బృందం ఇంటింటికీ తిరుగుతూ విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి ప్రభుత్వ బడిలోనే చేర్పించే విధంగా ఒప్పించారు. అనంతరం ప్రధానోపాధ్యాయురాలు బ్యూల మాట్లాడుతూ వర్ధన్నపేట ప్రాథమిక పాఠశాలలో డిజిటల్ పద్ధతితో క్లాస్‌లు బోధించడం జరుగుతుందన్నారు. ఇలాంటి సౌకర్యాలను విద్యార్థులు, తల్లిదండ్రులు అందిపుచ్చుకుని తమ పిల్లల భవిష్యత్తుకు బంగారుబాట వేయాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలో ఉచితంగా నాణ్యమైన విద్యను ఆటపాటలతో విద్యార్థులకు అనుభవం కలిగిన ఉపాధ్యాయులతో అందించడం జరుగుతుందన్నారు. వర్ధన్నపేట ప్రాథమిక పాఠశాలలో డిజిటల్ పద్ధతితో క్లాస్‌లు బోధించడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు డి.రాజకుమారి, ఎం.అనిత, ఎండి రహిం, జి సురేష్, గాయల సుమన్, తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో కారోబార్ మృతి

నర్సంపేట టౌన్, ఏప్రిల్ 22(ఆంధ్రజ్యోతి): నర్సంపేట మండలం రాజుపేటలో కారోబార్‌గా విధులు నిర్వర్తిస్తున్న తడక భిక్షపతి (36) అనారోగ్యంతో మంగళవారం మృతి చెందాడు. గత 20 ఏళ్లగా రాజుపేట గ్రామ పంచాయతీలో పంప్ ఆపరేటర్‌గా, కారోబార్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు. ఈ క్రమంలో కొన్ని నెలల క్రితం అనారోగ్యం బారిన పడిన భిక్షపతి హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపా రు. మృతునికి భార్య, కూతురు, కుమారుడు ఉన్నారు.

చంద్రయ్యపల్లిలో చలివేంద్రం ఏర్పాటు

నర్సంపేట టౌన్, ఏప్రిల్ 22(ఆంధ్రజ్యోతి): నర్సంపేట మండలంలోని చంద్రయ్యపల్లిలో వ్యాపారి వరంగంటి ప్రవీణ్‌రెడ్డి ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని పంచాయతి కార్యదర్శి శ్రావణకుమారి మంగళవారం ప్రారంభించారు కార్యక్రమంలో ఉప్పుల రాజు, బాసబోయిన రాజు, బయ్య నవీన్, రాజు, అజార్, రవి, శ్రీనివాస్, తిరుపతి పాల్గొన్నారు.

మైనర్ బాలిక అదృశ్యం

చెన్నారావుపేట, ఏప్రిల్ 22 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని ఓ గ్రామానికి చెందిన ఓ మైనర్ బాలిక అదృశ్యమైనట్లు ఎస్సై రాజేష్ రెడ్డి మంగళవారం తెలిపారు. ఇదే గ్రామానికి చెందిన (17) అనే మైనర్ బాలిక ఈ నెల 19న ఇంట్లో నుంచి బయటకు వెళ్లింది, అప్పటి నుంచి ఇంటికి తిరిగి రాలేదు. దీంతో కుటుంబ సభ్యులు వారి బంధువుల ఇళ్లలో, చుట్టు పక్కల ఇళ్లలో వెతికినా ఆచూకీ లభ్యం కాలేదు. దీంతో కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ఆత్మహత్యకు కారకులైన వారిని శిక్షించాలి

వర్ధన్నపేట రూరల్, ఏప్రిల్ 22(ఆంధ్రజ్యోతి) : ఆస్తి కోసం కన్న తండ్రి ఆత్మహత్య చేసుకుని చనిపోయేందుకు కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని వరంగల్ జిల్లా సీనియర్ సిటిజన్ అసోసియేషన్ అధ్యక్షుడు కోన్‌రెడ్డి మల్లారెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని కడారిగూడెం గ్రామంలో ఇటీవల ఆత్మహత్య చేసుకున్న వృద్ధుడు నాంపెల్లి మల్లేషం కుటుంబాన్ని పరామర్శించారు. కార్యక్రమంలో రిటైర్డ్ డీఎస్పీ దామెర నర్సయ్య, సీడీవో ధబేరా, సదానందం, యుగేందర్, రాజేంద్రప్రసాద్, సితాలే చంద్రశేఖర్, లక్ష్మీనారాయణ, యాదగిరి తదితరులు పాల్గొన్నారు

షాలోమ్ పాస్టర్స్ ఫెలోషిప్ కార్యవర్గం ఎన్నిక

నర్సంపేట టౌన్, ఏప్రిల్ 22(ఆంధ్రజ్యోతి): షాలోమ్ పాస్టర్స్ ఫెలోషిప్ నర్సంపేట డివిజన్ నూతన కమిటీని మంగళవారం పట్టణంలో జరిగిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. చైర్మన్‌గా రేజి జార్జి, అధ్యక్షుడిగా ఎం. ఆదామ్‌బెన్ని, గౌరవ అధ్యక్షులుగా బి. లాజర్, బోడ రవికుమార్, ఉపాధ్యక్షులుగా ఎం. లాజరస్, ఆర్. మత్తయి, ప్రధాన కార్యదర్శి బి.సైమన్ పీటర్, సహాయ కార్యదర్శి సీహెచ్. శ్రీధర్‌లు ఎన్నికయ్యారు. అలాగే కోశాధి కారిగా సీహెచ్. క్రాంతిపాల్, ఉప కోశాధికారి కె.డానియేల్‌పాల్, గౌరవసలహా దారులుగా జాకోబ్, పాల్, జాక్, ప్రేయర్ టీం సభ్యులుగా సాగర్, పాల్, నవీన్‌కుమార్, కమిటీ సభ్యులుగా ఎం.కుమార్‌పాల్, ఐజాక్ పాల్, యాదగిరి, శ్రీనివాస్, డివిజన్ అధికార ప్రతినిధులుగా ఎం.ఎ స్. ప్రభాకర్, వెంకన్న, అశోక్, ఐజాక్‌లను ఎన్నుకున్నారు.


ఉపాధి కూలీలకు వసతులు కల్పించాలి

నెక్కొండ, ఏప్రిల్ 22 (ఆంధ్రజ్యోతి): మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగంగా గ్రామీణ ప్రాంతంలో పనులు చేస్తున్న ఉపాధి కూలీలకు కనీస వసతులు కల్పించడంలో అధికారులు విఫలమౌతున్నారని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు నమిండ్ల స్వామి ఆరోపించారు. మండలంలోని బంజరుపల్లి, ముదిగొండ, మడిపల్లి గ్రామాల్లో ఉపాధి పనులు జరుగుతున్న ప్రాంతాలకు మంగళవారం వెళ్లి కూలీలతో మాట్లాడారు. భూము లు లేని నిరుపేదలకు సంవత్సరానికి రూ. 12 వేలు ఇస్తామన్న ప్రభుత్వం ఇంత వరకూ ఇవ్వకపోవడం విడ్డురంగా ఉందంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం నాయకులు జన్ను రమేశ్, లక్ష్మి, యశోద, పుష్పలత, కౌసల్య, రాంబాబు , మల్లయ్య , నరిసింహనాయక్, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

వేసవి సెలవులకు వచ్చి మృత్యు ఒడిలోకి ..

- విద్యుదాఘాతంతో బాలుడి మృతి

నెక్కొండ, ఏప్రిల్ 22 (ఆంధ్రజ్యోతి) : వేసవి సెలవుల్లో అమ్మమ్మ ఇంట్లో ఆనందంగా గడపడానికి వచ్చిన బాలుడు ప్రమాదవశాత్తు విద్యుదాఘాతంతో మృత్యు ఒడికి చేరిన విషాదకరమైన ఘటన నెక్కొండ మండలం గేటుపల్లి గ్రామంలో మంగళ వారం రాత్రి జరిగింది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గీసుకొండ మండలం విశ్వనాథపురం గ్రామానికి చెందిన భూక్య నవ్యానరేష్ దంపతుల కుమారుడు శివశంకర్(8) మూడు రోజుల క్రితం తల్లి, చెల్లెలితో కలిసి గేటుపల్లిలోని తన అమ్మమ్మ నాజీ ఇంటికి వచ్చాడు. తోటి స్నేహితులతో కలసి ఇంటి దాబా పైన ఆడుకుంటుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ తీగలకు తగలడంతో విద్యుదాఘాతానికి గురయ్యాడు. వెంటనే 108 వాహనంలో నర్సంపేట ఏరియా ఆసుపత్రికి తరలించగా అప్పటికే బాలుడు మృతి చెందినట్లు వైద్యులు తెలిపారని చెప్పారు. ఈ విషయమై ఫిర్యాదు అందలేదని నెక్కొండ పోలీసులు తెలిపారు. ప్రస్తుతం బాలుడి శవం నర్సంపేట ఏరియా ఆస్పత్రిలో ఉంది.



శివశంకర్(ఫైల్)